విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 21-05-2025 | సంపుటి : 11 | సంచిక : 118 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## ఎవ్వరూ మాట్లాడొద్దు.. లిక్కర్ స్కాంపై సీఎం ఆర్డర్స్



అమరావతి, మే 20: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు.వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు.రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

## రోహింగ్యాలతో అంతర్గత భద్రతకు ప్రమాదం



అమరావతి: రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం, అంతర్గత భద్రతకు ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వారు స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవడంలో వ్యవస్థలోని కొంతమంది పాత్ర ఉందని చెప్పారు. సరిహద్దుల్లో సైనికుల అప్రమత్తత కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యాల్లో ఉన్నాయని అన్నారు. ఇవాళ(మంగళవారం) గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని పవన్ కల్యాణ్ చెప్పారు.కుంకీ ఏనుగుల ద్వారా మదపుటేనుగుల గుంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమని సూచించారు. ఈ విషయంపైనే ఏపీ పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యమని గతంలో జరిగిన కిరాతక దాడుల్లో తేలిందని చెప్పారు.

## వక్ఫ్ చట్టంపై సీజేఐ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.ందుకు పిటిషనర్ల తరఫు హాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ (సంజీవ్ ఖాన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్ల ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. "నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు .సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు.

## సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?: జగన్



అమరావతి: టిడిపికి బలం లేకున్నా ఉప ఎన్నికల్లో గెలిచినట్టు ప్రకటించుకుంటున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. నరసరావుపేట, కారంపూడిలో గెలిచామని ప్రకటించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..కుప్పం మొదలు ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితని, రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదని మండిపడ్డారు. సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?నని జగన్ ప్రశ్నించారు. పోలీసులను పెట్టి వైఎస్ఆర్ సిపి సభ్యులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యలమంచిలిలో తమ పార్టీ గట్టిగా నిలబడి గెలిచామని చెప్పారు. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత రావాలంటే సమయం పడుతుందని, కూటమి ప్రభుత్వంపై నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలియజేశారు. తనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు హామి ఇచ్చారని, జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నారని పేర్కొన్నారు.కానీ వాటన్నింటినీ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. "మన ప్రభుత్వంలో మేనిఫెస్టోతో గడప గడపకూ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి వెళ్లాము. మనం చేసిన మంచి ఎక్కడికీ పోదు." అని అన్నారు. 10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రభుత్వాన్ని ఫుట్బాల్ లా తంతారని ధ్వజమెత్తారు. హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉందని, మాట ఇవ్వడమంటే వెన్ను పోటని బాబు నిరూపించారని విమర్శించారు. పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని చెప్పారు. రూ.3600 కోట్లు పెండింగ్ లో పెట్టారని, ఆరోగ్య ఆసరాలను పూర్తిగా ఎత్తివేశారని అన్నారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలేనట..!

### ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!



హైదరాబాద్, తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాబోయే మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది.మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది ఐఎండీ. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ 40-50 కిలోమీటర్ల వేగంతో జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వానలు పడుతాయని చెప్పింది. అలాగే, ఈ నెల 23, 24 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ వివరించింది.

## గుడ్ న్యూస్.. మెట్రో చార్జీలు తగ్గింపు



హైదరాబాద్: నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది. కాగా, ఇటీవల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

బుధవారం 21-05-2025

## ఎంబసీ నుంచే పాకీ పనులు

రాయబార కార్యాలయం పేరుతో పాక్ చేసిన పాకీ పనులు అన్నీఇన్నీకావు. భారత్‌లోని ఈ రాయబార కార్యాలయాన్నే ఒక గూఢచర్య హబ్‌గా పాక్ వాడేసింది. తన కార్యకాలాపాలన్నీ ఇక్కడి నుంచే నిర్వహించసాగింది. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత దేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. భారత నిఘా సంస్థలు హర్యానాలో ఒక మహిళా యూట్యూబర్, ఒక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసి, ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించాయి. ఇద్దరూ పాకిస్తాన్ ఇంటర్–సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన నిందితురాలు జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని హిసార్‌లో అరెస్టు చేశారు. ఆమె 3,77,000 కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లతో "ట్రావెల్ విత్ జో'' అనే యూట్యూబ్ ట్రావెల్ వ్లాగ్‌ను నడుపుతోంది. 2023లో ట్రావెల్ కంటెంట్ క్రియేషన్ ముసుగులో జ్యోతి పాకిస్తాన్‌ను సందర్శించిందని, కానీ పాకిస్తాన్ హైకమిషన్ అధికారి అహ్సన్–ఉర్–రహీం అలియాస్ డానిష్‌తో పరిచయంతో ఆమె తప్పుదారిలో నడిచినట్లు సమాచారం. అతనే ఆమెకు మాఏ కార్యకర్తలతో పరిచయం చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. డానిష్‌ను గతంలో భారతదేశం నుండి బహిష్కరించారు. గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడినందుకు పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. కాగా జ్యోతి పాకిస్తాన్‌కు ఆమె అనేకసార్లు వెళ్ళిన సమయంలో పాకిస్తాన్ నిఘా అధికారులను కలుసుకుని, భారత సైనిక స్థావరాలు, కదలికలపై సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించిందని తెలుస్తోంది. జ్యోతి మల్హోత్ర కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించిందని, గుర్తింపును నివారించడానికి తన ఫోన్‌లో నకిలీ పేర్లతో మాఏ పరిచయాలను కూడా నిల్వ చేసిందని ఆరోపించారు. ఆపాకిస్తాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు ఆమె యూట్యూబ్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న పాకిస్తాని గూఢచారుల అరెస్టుల సంఖ్య ప్రస్తుతం తీవ్ర చర్చణీయాంశంగా మారింది. ఇప్పటి వరకూ పాకిస్తాని గూఢచారులు 14 మందిని కేంద్ర రక్షణా దళం అరెస్ట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ సైనిక ఉద్రిక్తతల తరువాత అనుమానిత పాకిస్తానీ గూఢచారుల పై ఖటిన చర్యలు తీసుకుంటున్న కేంద్రం ఉపక్రమించింది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేయడం, భారత సైనిక సమాచారాన్ని పాకిస్తాన్ అధికారులకు చేరవేయడం వంటి ఆరోపణలపై మూడు రాష్ట్రాల నుంచి మొత్తం14 మందిని అరెస్టు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ 14 మంది గూఢచారులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారికిగా గుర్తించారు. గూఢచర్యానికి హబ్‌గా ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం మారడం మరో విశేషం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంలో పట్టుబడిన పాకిస్తానీ గూఢచారులందరిలో, చాలా మందికి పాకిస్తాన్ రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాయబార కార్యాలయం పేరుతో భారత్‌లో ఒక గూఢచర్య హబ్‌ను పాక్ ఏర్పాటు చేసి, తన కార్యకాలాపాలు నిర్వహించసాగింది. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత భారతదేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాత గూఢచారులుగా మారినట్లు గుర్తించారు. పాకిస్తాన్ వీసా, పాకిస్తాన్ పౌరసత్వం, డబ్బు సులభంగా లభిస్తాయని హామీ ఇవ్వడంతో గూఢచర్యానికి నిందితులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నిఘా వర్గాలకు చేరవేసిన సమాచారం, ఉగ్రవాదులతో సంబంధాలు, నగదు లావాదేవీలు సహా పహల్గామ్ ఉగ్రదాడి కోణాల్లో గూఢచర్యానికి పాల్పడిన వారిని దర్యాప్తు సంస్థలు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. హర్యానాలోని హిసార్‌కు చెందిన యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా, పాకిస్తాన్ వీసా, పాక్ స్పాన్సర్ చేసిన ట్రిప్పులు డబ్బుతో ఆకర్షితురాలై పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. భారతదేశ రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు పంపారని, తన ట్రావెల్ బ్లాగులు, వీడియోల ద్వారా పాకిస్తాన్‌కు సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దేవిందర్ సింగ్ ? హర్యానాలోని కైతాల్ నుంచి అరెస్టు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ సిబ్బంది డబ్బుతోపాటు అందమైన అమ్మాయిలను కలవడం వంటి ఆఫర్లతో ఆకర్షించబడ్డాడు. పాకిస్తాన్ కు మతపరమైన పర్యటన సందర్భంగా హనీట్రాప్ బాధితుడు ఇతడు. భారత సైనిక స్థావరాల గురించి సమాచారాన్ని పాకిస్తాన్ కు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి. షాజాద్ ? యూపీలోని మొరాదాబాద్ నుంచి అరెస్టు. మాఏ ఏజెంట్ల ద్వారా పాక్ ఎంబసీ అధికారులతో పరిచయం. వ్యాపారవేత్త ముసుగులో సులభమైన పాకిస్తానీ వీసా, డబ్బుకోసం గూఢచర్యానికి పాల్పడ్డట్టు ఆరోపణలు వచ్చాయి. హర్యానాలోని నుహ్ కు చెందిన అర్మాన్.. పాకిస్తాన్ ఎంబసీ ఉద్యోగులు ఆసిఫ్ బిలోచ్, జాఫర్‌లు డబ్బు పాకిస్తాన్ వీసాతో అర్మాన్ ను ప్రలోభ పెట్టినట్లు గుర్తింపు. నోమన్ ఇలాహి ? యుపిలోని కైరానా నివాసి. కార్యాలయ ఉద్యోగులు అతన్ని కైరానాకు చెందిన ఉగ్రవాది ఇక్బాల్ కానాకు పరిచయం చేశారు. డబ్బు దురాశ కోసం యువతను మాఏ ఎజెండాతో అనుసంధానించే పని. పాకిస్తానీ ఏజెంట్లకు డబ్బు అందించే మధ్యవర్తి ఇతడు. గజాలా– ు ఉచ్చులో బంధించి.. భారతదేశం అంతటా ఉన్న ౖ నివాసి. పాక్ రాయబార కార్యాలయ అధికారి డానిష్ సూచనల మేరకు పాక్ వీసా కోరుకునే వ్యక్తులను గూఢచర్యం చేయడానికి ప్రేరేపించాడు.

# వాట్సాప్ తో జరాభద్రం..

హైదరాబాద్, మే 20, ) ప్రస్తుత కాలంలో ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు అందరూ వాట్సాప్ తోనే చాటింగ్ చేస్తూ ఉంటారు. ఫ్యామిలీ, స్నేహితులు, ఉద్యోగులు ఇలా అందరూ ఆన్లైన్లో కలుసుకునే వేదికగా వాట్సాప్ ప్రధానంగా నిలుస్తుంది. వాట్సాప్ ద్వారా కేవలం సాధారణ మెసేజ్లు మాత్రమే కాకుండా కంపెనీకి సంబంధించిన విలువైన మెసేజ్లను కూడా పంపిస్తూ ఉంటారు. అయితే ఇలాంటి సమయంలో వాట్సాప్ వాడేవారు జాగ్రత్తగా ఉండాలని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు. అయినా కొందరు సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతిలో మోసాలు చేస్తున్నారు. తాజాగా వాట్సాప్ లో కొత్తరకం మోసం బయటపడింది. అదేంటంటే?వాట్సాప్ లో వినియోగదారుల ప్రవేశిక కోసం మాతృ సంస్థ మేధా ఎప్పటికప్పుడు సేఫ్టీ ఫీచర్స్ను అందుబాటులో ఉంచుతుంది. ఇప్పటికే ఎన్నో రకాల ఫీచర్స్ ను అందుబాటులోకి తెచ్చిన మెటా వినియోగదారుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కొత్తగా ఫీచర్స్ ను అందుబాటులోకి తీసుకొస్తుంది. తాజాగా వాట్స్అప్లో వినియోగదారులు మోసపోయే ప్రమాదం ఉందని గుర్తించిందిఇప్పటికే గుర్తుతెలియని మెసేజ్లను ఓపెన్ చేయవద్దని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. అలాగే. ఒజూని



వంటి మెసేజ్లు కూడా వినియోగదారుల ఖాతాలను ఖాళీ చేస్తాయని అప్రమత్తం చేసింది. అయితే తాజాగా కొత్త రకం మోసాన్ని బయటపెట్టింది. కొందరు సైబర్ నేరగాళ్లు ఒక ఇమేజ్ ని పంపిస్తారు. బైనరీ కోడ్ తో ఉన్నాయి ఇమేజ్ ని ఓపెన్ చేయగానే మాల్వేర్ మొబైల్ లోకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత వినియోగదారుడి ఖాతాకు సంబంధించిన సమాచారం సైబర్ నేరగాళ్లకు వెళ్లిపోతుంది. దీంతో ఓటీపీ వంటి మెసేజ్లు హ్యాక్ కు గురి అవుతాయి. అందువల్ల గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి వచ్చే ఇమేజ్ ని ఓపెన్ చేయవద్దని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ఇప్పటికే ఇలాంటి ఇమేజ్ ని ఉపయోగించి మోసపోయారని గుర్తించింది. అందువల్ల ఇకనుంచి అయినా జాగ్రత్తగా ఉండాలని వాట్సాప్ సైతం హెచ్చరిస్తోంది. అయితే వాట్సాప్ లో సేఫ్టీ కోసం ఎన్నో రకాల ఫీచర్స్ ఇప్పటికీ అందుబాటులోకి వచ్చాయి. అయినా కొందరు వినియోగదారుల అవగాహన లేని తో చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి తరుణంలో వాట్సాప్ లో ఉపయోగించేవారు గుర్తుతెలియని గ్రూపులో గానీ గుర్తు తెలియని నెంబర్లో గాని చాటింగ్ చేయవద్దని చెబుతున్నారు. గుర్తుతెలియని నియమాలలో మినిమం మెసేజ్ పెట్టిన వారికి వాట్సాప్ ఇన్ఫర్మేషన్ వెళ్లిపోతుందని అంటున్నారు. అంతేకాకుండా మొబైల్ కి సంబంధించిన సమాచారం సైబర్ నేరగాళ్లు తెలుసుకునే ప్రమాదముంది. మరోవైపు వినియోగదారుల ఎంటర్టైన్మెంట్ కోసం ఎన్నో రకాల ఫీచర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అయితే వీటిని ఉపయోగించే విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. వీడియో లింకులతోనూ కొందరు ఓన్ ఇన్ఫర్మేషన్ తెలుసుకుంటున్నారు. తెలిసిన గ్రూపుల్లోనూ కొందరు ఇలాంటి రకమైన మెసేజ్లు ఉంచడం వల్ల అవగాహన లేకుండా వాటిని ఓపెన్ చేస్తున్నారు. ఇకనైనా ఇలాంటి మెసేజ్లు విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు.

# టర్కీ, అజర్ బైజాన్ లకు 75 శాతం పడిన పర్యాటకులు

హైదరాబాద్, మే 20, (న్యూస్ పల్స్)జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. తుర్కియే పాకిస్తాన్‌కు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేయడం, అజర్‌బైజాన్ భారత దాడులను ఖండిస్తూ పాక్‌కు సంఘీభావం తెలపడంతో ఈ రెండు దేశాలపై బహిష్కరణ ఉద్యమం ఊపందుకుంది. హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల పర్యాటకులు తమ వేసవి సెలవు ప్రణాళికలను రద్దు చేసుకుంటూ ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నారు. వేసవి సెలవుల సీజన్‌లో తుర్కియే, అజర్‌బైజాన్‌లు తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు ఆకర్షణీయ గమ్యస్థానాలుగా ఉంటాయి. ఈ ఏడాది దాదాపు లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ దేశాలను సందర్శించేందుకు ప్రణాళికలు రూపొందించారని అంచనా. అయితే, ఈ రెండు దేశాలు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలవడంతో హైదరాబాద్‌లో కేవలం రెండు మూడు రోజుల్లోనే 10 వేల మందికి పైగా పర్యాటకులు తమ బుకింగ్‌లను రద్దు చేసుకున్నారని వాల్మీకి టూర్స్ అండ్ ట్రావెల్స్ వ్యవస్థాపకుడు హరికిషన్ వెల్లడించారు. ట్రావెల్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడా తుర్కియే, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేయాలని సూచించింది, దీంతో టూర్ ఆపరేటర్లు ఈ దేశాలకు సంబంధించిన ప్రమోషనల్ ఆఫర్‌లను ఉపసంహరించారు.

రద్దుల ఇదే కారణం..

హైదరాబాద్: గత వారంలో తుర్కియేకు 22%, అజర్‌బైజాన్‌కు 30% బుకింగ్‌లు రద్దయ్యాయి.

తెలుగు రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ తుర్కియే, అజర్‌బైజాన్‌లకు పర్యాటకులను పంపడం పూర్తిగా నిలిపివేసింది. ఏటా ఈ రెండు దేశాలకు 8 వేల మంది పర్యాటకులు వెళ్లేవారని అంచనా.

జాతీయ స్థాయి: మేక్‌మైట్రిప్, ఈజ్‌మైట్రిప్ వంటి ప్రముఖ ట్రావెల్ సంస్థలు తుర్కియే, అజర్‌బైజాన్‌లకు బుకింగ్‌లు 60% తగ్గినట్లు, రద్దులు 250% పెరిగినట్లు నివేదించాయి.

తుర్కియే, అజర్‌బైజాన్ ఆకర్షణలు..

తుర్కియే, అజర్‌బైజాన్‌లు చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తాయి. ఈ దేశాల్లోని కొన్ని ప్రముఖ ఆకర్షణలు.

తుర్కియే

ఇస్తాంబుల్: చారిత్రక హగీష్ సోఫియా మ్యూజియం, టోప్‌కపీ ప్యాలెస్, బ్లూ మసీదు వంటి ప్రదేశాలు పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తాయి.

కపడోసియా: హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌లు, పురాతన గుహ నివాసాలు ప్రసిద్ధి.

షాపింగ్: ఇస్తాంబుల్‌లోని గ్రాండ్ బజార్‌లో 4 వేలకు పైగా దుకాణాలు ఉన్నాయి, ఇక్కడ సాంప్రదాయ కార్పెట్లు, ఆభరణాలు, డ్రైఫ్రూట్స్ లభిస్తాయి.

ప్రీ?వెడ్డింగ్ షూట్‌లు: బాస్ఫరస్ నది తీరం, పురాతన కోటలు సినిమా, వివాహ షూటింగ్‌లకు ఆదరణీయం.

అజర్‌బైజాన్

బాకు: పాత నగరం (ఇచెరిషెహెర్) యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలం. షిర్వాన్‌షాహ్ ప్యాలెస్, మైడెన్ టవర్ ప్రసిద్ధి.

హైదర్ అలియేవ్ సెంటర్: ఆధునిక ఆర్కిటెక్చర్‌కు ప్రతీక, జహా హదీద్ రూపొందించిన ఈ కట్టడం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.


ఫైర్ టెంపుల్: జొరాస్ట్రియన్ సంస్కృతికి చిహ్నం, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థలం. బడ్జెట్ ఫ్రెండ్లీ: ఒక వారం పర్యటనకు రూ.80 వేల నుంచి రూ.90 వేలు మాత్రమే ఖర్చవుతాయి, ఇది భారతీయులకు సరసమైన గమ్యస్థానంగా చేసింది.

బాయ్‌కాట్ ప్రభావం

2024లో దాదాపు 3.3 లక్షల మంది భారతీయులు తుర్కియే, 2.4 లక్షల మంది అజర్‌బైజాన్‌ను సందర్శించారు, ఈ రెండు దేశాలకు రూ. 6,900 కోట్లకు పైగా ఆదాయాన్ని అందించారు. ప్రస్తుత బహిష్కరణ ఉద్యమంతో ఈ దేశాల టూరిజం ఆదాయంపై తీవ్ర ప్రభావం పడనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఏటా 8 వేల మంది పర్యాటకులు ఈ దేశాలకు వెళ్తారని, ఇప్పుడు ఈ సంఖ్య గణనీయంగా తగ్గనుందని టూర్ ఆపరేటర్లు అంచనా వేస్తున్నారు. అదనంగా, భారత వాణిజ్య సంస్థ అంఎ తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య సంబంధాలను రద్దు చేయాలని 24 రాష్ట్రాల నాయకుల సమావేశంలో నిర్ణయించింది, దీంతో ఈ దేశాల ఆర్థిక నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. తుర్కియే, అజర్‌బైజాన్ టూర్లను రద్దు చేసుకుంటున్న తెలుగు పర్యాటకులు ప్రత్యామ్నాయంగా ఆసియా దేశాలను ఎంచుకుంటున్నారు. వీటిలో వియత్నాం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇతర గమ్యస్థానాల్లో దుబాయ్, మలేసియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా ఉన్నాయి. కూకట్‌పల్లికి చెందిన ఓ ట్రావెల్స్ ప్రతినిధి మాట్లాడుతూ, "వియత్నాం బడ్జెట్ ఫ్రెండ్లీగా ఉండటమే కాకుండా, హనోయ్, హా లాంగ్ బే, హో చి మిన్ సిటీ వంటి ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి" అని తెలిపారు.

తుర్కియే, అజర్‌బైజాన్ ప్రతిస్పందనబహిష్కరణ ఉద్యమం నేపథ్యంలో తుర్కియే టూరిజం శాఖ భారతీయ పర్యాటకుల భద్రత, సంతృప్తికి కట్టుబడి ఉన్నామని, హోటళ్లు, రెస్టారెంట్లు ఎప్పటిలాగే ఆతిథ్యం అందిస్తాయని ప్రకటించింది. అయితే, ఈ హామీలు పర్యాటకుల నిర్ణయాన్ని మార్చలేకపోయాయి. అజర్‌బైజాన్ నుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రతిస్పందన లేదు, కానీ టూరిజం రంగంలో నష్టం స్పష్టంగా కనిపిస్తోంది.

# బంగ్లా. పాకిస్తాన్ లకు భారత్ షాక్



ముంబై, మే 20, (న్యూస్ పల్స్) భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న పొరుగుదేశాలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా, ఆర్థిక పరంగా గట్టిగా బుద్ధి చెబుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి దేశాలు.. నిత్యం భారత్ అంటే అక్కసు వెళ్లగక్కుతున్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా ఈ 3 దేశాలు పరస్పరం సహకారం అందించుకుంటున్నాయి. షేక్ హసీనా ప్రధానిగా ఉన్నంతవరకు భారత్‌కు మిత్రదేశంగా ఉన్న బంగ్లాదేశ్.. ఆమె గద్దె దిగిపోవడంతో ఒక్కసారిగా శత్రుదేశంగా మారిపోయింది. ఇక చైనా, పాకిస్తాన్ అయితే గత కొన్ని దశాబ్దాలుగా భారత్‌తో వైరం పెట్టుకుంటూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ 3 దేశాలకు బుద్ధి చెప్పేందుకు భారత్ అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్, చైనా, పాకిస్తాన్ దేశాలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. భూమార్గం ద్వారా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి దిగుమతి అయ్యే వస్త్రాలను ఆంక్షలు విధించే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడంతో దేశీయ వస్త్ర పరిశ్రమకు రూ.వెయ్యి 1000 కోట్ల నుంచి రూ.2 వేల కోట్ల మేర కొత్త అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశం ఉందని భారత్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఈ నిర్ణయం కారణంగా దేశీయ, ఇంటర్నేషనల్ బ్రాండ్ దుస్తుల సప్లై చైన్ దెబ్బతినే అవకాశాలు ఉన్నాయనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీనివల్ల చలికాలంలో టీ–షర్టులు, డెనిమ్స్ దుస్తుల ధరలు 2–3 శాతం పెరిగే అవకాశం ఉందని సమాచారం. దీనికి సంబంధించి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. బంగ్లాదేశ్ నుంచి భూ సరిహద్దుల ద్వారా దుస్తులు, ఇతర ఉత్పత్తుల దిగుమతులను భారత్ నిషేధించింది. అయితే కోల్‌కతా, నవ షేవా పోర్టుల ద్వారా సరుకు రవాణాకు అనుమతి ఉంది. భారత్‌లోకి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకం లేని కారణంగా బంగ్లాదేశ్ నుంచి పన్ను లేకుండానే దిగుమతి అయ్యే వస్త్రాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కారణంగా దేశీయంగా టెక్స్‌టైల్స్ పరిశ్రమను ప్రోత్సహించి.. విదేశీ దుస్తులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అదే సమయంలో చైనా నుంచి రహస్యంగా బంగ్లాదేశ్ మీదుగా భారత్‌లోకి మళ్లించబడుతున్న వస్తువులను కూడా అరికట్టవచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే చైనా నుంచి భారత్‌లోకి నేరుగా రవాణా చేస్తే ప్రస్తుతం 20 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే నూలుపై ఏప్రిల్ నెలలోనే బంగ్లాదేశ్ పరిమితులు విధించిందని.. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా తెలిపారు. ఇది సాంప్రదాయకంగా భారత్ మొత్తం నూలు ఎగుమతిలో దాదాపు 45 శాతం ఉంటుంది. బంగ్లాదేశ్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయానికి వ్యూహాత్మకంగా భారత్ తీసుకున్న బలమైన ప్రతిస్పందనగా కనిపిస్తోందని రాకేష్ మెహ్రా వెల్లడించారు. ఈ నిర్ణయం బంగ్లాదేశ్ దుస్తుల దిగుమతి వ్యయాన్ని పెంచుతుందని.. దీని వల్ల దేశీయ రెడీమేడ్ గార్మెంట్ ఉత్పత్తిదారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. భారత్ నుంచి నూలు ఎగుమతి చేసేవారు తమ సరఫరాను దేశీయ మార్కెట్‌కు మళ్లించడానికి వీలు కలుగుతుందని.. తద్వారా డిమాండ్ గ్యా?ప్‌ను పూరించవచ్చని పేర్కొన్నారు. క్లాతింగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఏఐ) అధ్యక్షుడు సంతోష్ కటారియా.. తక్కువ ధర కలిగిన బట్టలు భారతీయ రిటైల్ మార్కెట్‌లోకి అడ్డగోలుగా ప్రవేశిస్తున్నాయనే పరిశ్రమ దీర్ఘకాలిక ఆందోళనను ఈ చర్య పరిష్కరిస్తుందని.. ఇది దేశీయ తయారీదారులపై ముఖ్యంగా ఎంఎస్ఎంఈలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

# పేపర్ బోర్డు పేరుతో రియల్ దందా

ఖమ్మం, మే 20, (న్యూస్ పల్స్)పరిశ్రమల స్థాపనకు కారు చౌకగా ప్రభుత్వ భూములు పొంది నామమాత్రంగా పరిశ్రమలు స్థాపించినట్టు చేస్తూ ప్రభుత్వ భూము ల్లో అక్రమ వెంచర్లతో స్థిరాస్తి వ్యాపారం జో రుగా సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ పరిసర ప్రాంతంలో యదేచ్ఛగా ప్ర భుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు గెలుస్తున్నాయి. సర్వే నెంబరు 137/1. 20 కుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఈ భూమికి త ప్పుడు సర్వే నెంబర్ 137/2/ం చూపి ప్రైవే ట్ పట్టా భూమి పేరుతో కాగితాలు సృష్టించారు. 2004 సంవత్సరంలో విజయవాడ కు చెందిన నాగ వెంకట శ్రీలక్ష్మి ఈ భూ మిని కొనుగోలు చేసి, బండా రామిరెడ్డి వద్ద నుండి ఓ అట్టల ఫ్యాక్టరీ నిర్మాణం చేశారు. ఈ ఫ్యాక్టరీ కి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మరో చోట ఉన్న శ్రీ పద్మాలయ పేపర్ బోరడ్స్ అనే ఫ్యాక్టరీ అ నుమతులను చూపుతూ, ప్రభుత్వానికి చె ల్లించాల్సిన పన్నులకు వేగనామం పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. పద్మాలయ పేపర్ బోరడ్స్ పాల్వంచ మండలం దంతాల బోర గ్రామానికి చెందిన ఒక గిరిజనుడిని బినామీగా నమోదు చేసినట్లు సమాచారం. ఇటీవల బినామీ గిరిజనుడికి, కర్మాగారం నిర్వాహకులకు మనస్పర్థలు వెలబడటంతో విష యం వెలుగు చూసింది. ఒకవైపు అనుమతులు లేకుండా అట్టాల ఫ్యాక్టరీ నడుపుతూ, మ రోవైపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ వెంచర్లతో భూదందా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీ, పరిశ్రమల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తో పెద్ద మొ త్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ స్థలంపై ఎల్ టి ఆర్ కేసులు నమోదైన ఎటు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కల్పించుకొని చెంచుపల్లి మండలం ఇండస్ట్రియల్ పార్కు ఏరియాలో జరుగుతున్న భూధందా పై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూములను పరిర క్షించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# మహానాడుకు జూనియర్...

కడప, మే 20, తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది.



అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టారు. అటు తరువాత పార్టీ కార్యక్రమాలతో పాటు మహానాడులోనూ పాల్గొన్నారు. 2014లో ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. అటు తరువాత క్రమేపి పార్టీతో పాటు కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పూర్తిగా సినిమాలకే పరిమితం అయ్యారు.అయితే 2024 ఎన్నికలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పార్టీలో వినిపించేది. జూనియర్ ఎన్టీఆర్ సేవలను వినియోగించుకోవాలని కేడర్ కోరేది. అయితే జూనియర్ ఎన్టీఆర్ పార్టీతో పాటు నందమూరి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొందరు ముఖ్య నేతలు జూనియర్ ఎన్టీఆర్ తో సహితంగా ఉండడం? వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై టిడిపి అంచనాలకు తగ్గట్టు జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆగ్రహానికి కారణమయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అటు తరువాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు లభించడంపై జూనియర్ ఎన్టీఆర్ను అందరూ అభినందించారు. ఒక రకమైన సానుకూల వాతావరణం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో జూనియర్ ఎన్టీఆర్ మహానాడుకు పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయితే పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెట్టారు జూనియర్ ఎన్టీఆర్. మరి టిడిపి నుంచి ఆహ్వానం వెళ్తే ఎలా స్పందిస్తారో చూడాలి.

# వంద రోజులుగా జైల్లోనే వంశీమోహన్



విజయవాడ, మే 20, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇప్పట్లో జైలు నుంచి బయటపడే అవకాశం కనిపించడం లేదు. ఆయనపై వరుస పెట్టి కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఒక కేసులో బెయిల్ లభిస్తే.. మరో కేసు నమోదు చేస్తున్నారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ ఖైదీగానే ఉండిపోవాల్సి వస్తోంది. మరోవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. శ్వాస తీసుకోవడానికి కూడా ఆయన ఇబ్బంది పడుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వల్లభనేని వంశీ మోహన్ పరిస్థితిని తలచుకొని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ రాజకీయంగా తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలను తలచుకొని ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజకీయాల విషయంలో కీలక నిర్ణయానికి వచ్చారు. బెయిల్ లభించిన వెంటనే ఆయన ఓ ప్రకటన చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్ పై పశ్చాత్తాపం.. గన్నవరం నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2014లో తొలిసారిగా గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి ఆయనకే

## రాజకీయాలకు గుడ్ బై

ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. జగన్ ప్రభంజనంలో సైతం వల్లభనేని వంశీ మోహన్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఆ వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నది బహిరంగ రహస్యం. అయితే ఇప్పుడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు వల్లభనేని వంశీ మోహన్. సుమారుగా 100 రోజులపాటు జైల్లో ఉండి అనారోగ్యానికి గురయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో న్యాయ సాయం అందడం లేదని ఆవేదనతో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం తన వ్యక్తిగతంగా దెబ్బతిన్నానని.. నాడు తాను ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నట్లు తెలుస్తోంది.గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి, అక్కడ పనిచేస్తున్న సత్య వర్ధన్ అనే వ్యక్తి కిడ్నాప్ వంటి కేసులు నమోదు చేశారు ఏపీ పోలీసులు. ఫిబ్రవరి 13న హైదరాబాదులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. అప్పటినుంచి కేసు మీద కేసులు పెడుతూనే ఉన్నారు. మొత్తం ఆరు కేసులు పెట్టారు. అందులో ఐదు కేసుల్లో బెయిల్ లభించింది. అయితే ఇంతలో నకిలీ ఇళ్లపట్టాలకు సంబంధించి కేసు నమోదు చేశారు. దీంతో ఆయన రిమాండ్ మరో రెండు వారాలపాటు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. లాయర్లతో వంశీ మోహన్ భార్య స్వయంగా మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ కోసం ఇంత చేస్తే.. అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంపై వల్లభనేని వంశీ మోహన్ ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు గన్నవరం విషయంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను దుట్టా రామచంద్ర రావు కుమార్తెకు అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో వల్లభనేని వంశీ మోహన్ లో మరింత మనస్థాపం పెరిగినట్లు సమాచారం. తనకు మాట మాత్రం చెప్పకుండా నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి ఎలా అప్పగిస్తారని లోలోపల బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే బెయిల్ పై విడుదలైన వెంటనే ఒక ప్రకటన జారీ చేయాలని వంశీ నిర్ణయించుకున్నట్లు సమాచారం. రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన ప్రభావాన్ని కోల్పోయారు. తన ఈ పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి తీరు కారణమని వల్లభనేని వంశీ మోహన్ ఆరోపించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే వల్లభనేని వంశీ మోహన్ లో రియలైజేషన్ కనిపిస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా ఆయన ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# గ్రీవెన్స్ సెల్ లోనే లంచం... ఆత్మహత్యాయత్నం

గుంటూరు, మే 20, )ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. వారంలో ఒకసారి ఇక్కడకు వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ఇలా వస్తున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదనతో ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరికొందరు అధికారులే షాక్ తినేలా ప్రవర్తిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌కు ఓ యువతి వచ్చింది. తన భూమి కబ్జా అయిందని చెప్పింది. భువనేశ్వరి అనే యువతి తన సమస్యను వివరించే అర్జీతోపాటు తన చెవిదుద్దులను కూడా అధికారుల ముందు పెట్టింది. దీంతో అధికారులు షాక్ తిన్నారు. తన భూమి కబ్జాకు గురి అయిందని వాపోయారు. తన భూమి వివాదం కోర్టులో ఉండగానే కొందరు వ్యక్తులు వచ్చి కబ్జా చేశారని. అక్కడ ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపింది. భూ వివాదంపై స్థానిక నాయకత్వాన్ని అధికారులను కలిసినా ఎవరూ న్యాయం చేయడం లేదని ఆ యువతి బోరుమన్నారు. డబ్బులు ఉన్న వారికే న్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారనే తన చెవి దుద్దులను తీసి ఇచ్చినట్టు చెబుతున్నారు. తనకు ఎవరి అండా లేదని అన్నారు. తాతయ్య తానే ఉంటున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. గుంటూరు జిల్లాలో కూడా కలెక్టరేట్ వద్ద మహిళ సూసైడ్ అటెంప్ట్ చేశారు. తన సమస్యలు చెప్పుకోవడానికి ఈ ఉదయం కలెక్టరేట్‌కు వెళ్లారు. తన స్థలం కబ్జాకు గురి అయిందని చాలా రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అందుకే ఇవాళ కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె తన తెచ్చుకున్న పురుగుల మందు తాగేశారు. పురుగుల మందు తాగేసిన మహిళ తన భూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఈ విషయం చెప్పేసి అక్కడే కూర్చుండిపోయారు. వెంటనే అధికారులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్‌కు వచ్చిన పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. తాను అక్కడి నుంచి కదలబోనంటూ భీష్మించించారు. తన భూమిని కబ్జా చేసిన వాళ్ళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి ఆమెను అధికారులు ఒప్పించి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# చిత్తూరు, విజయనగరం జిల్లాలకు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 20, ఆంధ్రప్రదేశ్‌కు కుంకీ ఏనుగులు ఎంట్రీ ఇవ్వబోతున్నాయి.. రాష్ట్రంలో పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగుల బెడద నుంచి రక్షించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఏనుగుల్ని అదుపు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం సహకారంతో ఆరు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. ఈ మేరకు కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 21న బెంగళూరులోని విధానసౌధలో ఏనుగులను అప్పగించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.కర్ణాటక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాలతో స్నేహంగా ఉంటోంది అని మంత్రి ఈశ్వర్ ఖండ్రే అన్నారు. గతేడాది ఆగస్టు 8న పవన్ కళ్యాణ్ కుంకీ ఏనుగులు కావాలని కోరారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 27న విజయవాడలో జరిగిన చర్చల్లో ఏనుగులను ఇచ్చేందుకు అంగీకరించారని.. ఇప్పుడు వాటిని ఇవ్వడానికి సిద్ధంగా



ఉన్నామన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొనే ఏనుగులను మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం లేదన్నారు. ఏపీ నుంచి ఏనుగులు కర్ణాటకలోకి రాకుండా అక్కడి ప్రభుత్వమే చర్యలు తీసుకుంటోంది అన్నారు.ఆంధ్రప్రదేశ్ (ఏపీ), కర్ణాటక ప్రభుత్వాలు కుంకీ ఏనుగుల విషయంలో ఒక ఒప్పందం చేసుకున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపడానికి ఈ ఒప్పందం కుదిరింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ చర్య తీసుకున్నారు. ఈ సమస్యపై పవన్ కళ్యాణ్ ఇటీవల బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపమని ఆయన కోరగా, వారు వెంటనే అంగీకరించారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగింది.చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల సంచారం వల్ల వస్తున్న సమస్యలను పరిష్కరించడానికి కుంకీ ఏనుగులను తెస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో మాట్లాడిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ దగ్గర ఉన్న ఏనుగులు వయసు పైబడటంతో ఇబ్బందులు వస్తున్నాయని.. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులను పంపమని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బయటకు వస్తున్న వైసీపీ సీనియర్ నేతలు

విజయవాడ, మే 20,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి ది సోలో పెర్ఫార్మెన్స్. ఆ పార్టీకి కర్త, కర్మ,క్రియ ఆయనే. కుటుంబ సభ్యులకు సైతం ఆ పార్టీలో చోటు లేదని స్పష్టమైంది. సోదరితో పాటు తల్లి సైతం పార్టీకి దూరమయ్యారు. తన ఆర్థిక ప్రగతికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదిగా నిలబడి పని చేసిన విజయసాయిరెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి మాటకు తిరుగులేదు. ఆయనకు ఎదురు చెప్పే ధైర్యం ఏ సీనియర్ చేయలేదు. ఆయన ముందు కూడా కూర్చోవడానికి వీలులేని పరిస్థితి ఉందని ఒక ప్రచారం ఉంది. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఎదురు తిరుగుతున్నారు కొందరు సీనియర్లు. తిరుగుబాటు అనేకంటే.. జగన్మోహన్ రెడ్డికి ఉచిత సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పరాజయం ఎంతటి వారినైనా లోకువ చేస్తుంది అంటారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అది స్పష్టం అవుతోంది.2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో చాలామంది సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు. ధర్మాన ప్రసాదరావు, ఆనం రామనారాయణ రెడ్డి లాంటి నేతలను పక్కన పెట్టారు. తన సొంత మార్క్ ఉండేలా క్యాబినెట్ ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు కూడా సీనియర్లు నోరు తెరవ లేకపోయారు. ఏదైనా ప్రభుత్వ పథకం ప్రారంభించే సమయంలో.. బటన్ నొక్కే సమయంలో సైతం తాను ఒక్కడే కుర్చీలో కూర్చునేవారు. తన తండ్రి సమకాలీకులైన మంత్రులకు సైతం కుర్చీలు ఏర్పాటు చేసే వారు కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎవరిని లెక్క చేసేవారు కాదు. అలాగని అధినేత జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించే సాహసం ఎవరు చేయలేకపోయేవారు.అయితే మొన్నటి ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. సీనియర్లు ఒక్కొక్కరు నోరు తెరుస్తున్నారు. బహిరంగంగానే జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను చెబుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి 100 కారణాలు అని ఆ మధ్యనే సీనియర్ నేత బొత్స సత్యనారాయణ చెప్పుకొచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి పనులు చేసినా ప్రజలు తిరస్కరించాలని.. చంద్రబాబు మభ్యపెట్టి హామీలు ఇచ్చారని జగన్ పదేపదే చెబుతున్నారు. కానీ బొత్స లాంటి నేతలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 100 కారణాలు ఉన్నాయని చెప్పుకున్నారు. ఆ 100 కారణాలు ఏంటి అన్నది బహిరంగ రహస్యమే. అది అధినేత జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన దేనని తెలుస్తోంది. పార్టీలో సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం ఒక కారణమని కూడా చెప్పుకోవచ్చు. అయితే ఇప్పుడు అదే సీనియర్లు ఒక్కొక్కరు మీడియా ముందుకు వచ్చి మరి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలను తప్పుపడుతున్నారు. ఆయన మంచివాడు అంటూనే తీసుకున్న నిర్ణయాలు తప్పని మాత్రం చెబుతున్నారు.కడప జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి జగన్ మంచితనం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఎప్పుడూ దేవుడు చూసుకుంటాడని అన్నారని.. కానీ జగన్ కు దేవుడుకు మధ్య చంద్రబాబు ఉన్న విషయాన్ని మరిచిపోయారని.. చంద్రబాబు కుటిల రాజకీయ వ్యూహకర్తతో పోల్చిన రాచమల్లు.. జగన్మోహన్ రెడ్డి అతి మంచి వాడు అని చెప్పుకొచ్చారు. మరో సీనియర్ నేత, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోకపోవడం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని కామెంట్స్ చేశారు. బిజెపితో కలిసి పోటీ చేసి ఉంటే అధికారంలోకి వచ్చే వాళ్ళమని తేల్చి చెప్పారు. అయితే ఇదే సీనియర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చేందుకు సాహసించలేదు. ఇప్పుడు మాత్రం నోరు తెరిచి మంచివాడు అంటూనే జగన్మోహన్ రెడ్డిని తప్పుపడుతున్నారు.

# చాట్ జీపీటీ, ఏఐని ఓన్ చేసుకుంటున్న బాబు

విజయవాడ, మే 20, చంద్రబాబు. ఈ మాట వింటే గుర్తుకొచ్చే పేరు టెక్నాలజీ. దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత చంద్రబాబు టెక్నాలజీకి జై కొట్టారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని.. తన స్నేహితుడు చంద్రబాబు టెక్నాలజీకి ఆద్యుడు అని కొనియాడారు. గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబును చూసి చాలా నేర్చుకున్నానని చెప్పుకొచ్చారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మించిన ఘనత ఆయనదే. దీనిని ఆయన ప్రత్యర్థులు సైతం ఒప్పుకుంటారు. అయితే చంద్రబాబు తనకున్న ఈ బ్రాండ్ ను అన్ని సందర్భాల్లో వాడుకోగలరు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని చెబుతున్నారు. డ్రోన్స్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇదంతా చంద్రబాబు ముందు చూపుతోనే చేస్తున్నారు.తాజాగా విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు ఏపీ సీఎం చంద్రబాబు. అక్కడ కూడా టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టెక్ ఏఐ కాంక్లేవ్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవారు. కానీ ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించినట్లు చెప్పారు. మరోవైపు జాతీయ రహదారుల విస్తరణ విషయాన్ని కూడా ప్రస్తావించారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి.. పేదరికం లేని సమాజమే లక్ష్యం అని తేల్చి చెప్పారు చంద్రబాబు. రైతు అనుబంధ రంగాల సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కూడా చెప్పారు.అయితే చంద్రబాబు తన ప్రసంగంలో చివరి మాటగా టెక్నాలజీని ప్రస్తావించారు. ఏ సమావేశం అయినా తాను టెక్నాలజీ గురించి మాట్లాడకుండా ఉండలేనని కూడా చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవడంలో భారతదేశ ముందు ఉండడం ఆనందంగా ఉందన్నారు. అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని విరివిగా వాడుకుంటున్నారని చెప్పారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్నారని చెప్పారు. అందులో తెలుగు ప్రజలు అధికంగా టెక్నాలజీని వాడుకొని అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. తద్వారా టెక్నాలజీకి తాను ఎంత ప్రాధాన్యం ఇచ్చానో.. తద్వారా ఎంత అభివృద్ధి జరిగిందో వివరించే ప్రయత్నం చేశారు. మొత్తానికి ఏ సమావేశం అయినా.. తన టెక్నాలజీకి కొంత భాగం చంద్రబాబు కేటాయించడం పరిపాటిగా మారింది.

# నేడు అంతర్జాతీయ టీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

నిజమే టీని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. చాయ్ ప్రాముఖ్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2020 మే 21ని అంతర్జాతీయ టీ దినంగా ప్రకటించింది. సంబంధిత తీర్మానం డిసెంబర్ 21, 2019న ఆమోదించబడింది మరియు ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని కోరింది. ఈ రోజే మూడోవ టీ దినం అయినందున.. టీ ప్రియులందరికీ శుభాకాంక్షలు. వేల సంవత్సరాల క్రితం చైనా దేశంలో పుట్టిన టీ ప్రపంచ మంతా మనుషుల మధ్య అనుబంధానికి, అను సంధానంగా మారింది. అంతటి పేరున్న టీ మంచిదేనని నిపుణులు అంటున్నారు.ఇక టీ చరిత్ర విషయానికి వస్తే.. 15వ శతాబ్దంలో చైనాలో ఒక వైద్యుడు ఆకులను తుంచి ఎండబెట్టి ఒక ప్రత్యేకత ఉష్ణోగ్రతకు వేడి చేసి వేడి నీటిలో నాన బెట్టగా వచ్చిన డికాషన్‌ను వైద్య పరీక్షలో సేవించాడు. డికాషన్ తాగడం వల్ల ఉత్తేజాన్ని పొందాడు. 17వ శతాబ్దంలోకి వచ్చే సరికి ఈస్ట్ ఇండియా కంపెనీ వినిమయ పద్ధతిలో బట్టలు, వెండికి, నల్ల మందుకు బదులుగా టీని చైనా నుంచి దిగుమతి చేసుకునేవారు. 1823లో బ్రిటన్‌కు చెందిన బ్రూస్ సోదరులు అస్సాంలో తేయాకులు కనిపెట్టినప్పుడు భారతదేశంలో టీ ఉత్పాదన మొదలైంది. ప్రస్తుతం అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాషా?ట్రల్లో ఎక్కువగా ఉండగా త్రిపుర, కర్ణాటక, మణిపూర్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా తేయాకు తోటలు ఉన్నాయి. ఇక టీ లో ఎన్నో రకాలు వచ్చాయి. అల్లం, ఇలాచీ, మసాల, దమ్, ఇరానీచాయ్‌లతోపాటు చక్కని ఆరోగ్యం కోసం గ్రీన్ టీ, లెమన్ టీ, బ్లాక్ టీ, మెంతాల్, హెర్బల్ టీ ఇలా చాలానే అందుబాటులోకి వచ్చాయి.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్ మెంట్

పెద్దపల్లి మే 20, స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 24న ఉదయం 9.30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 15కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఆన్ క్యాంపస్ రిక్రూట్ మేంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రిక్రూట్ మెంట్ డ్రైవ్ లో ఉద్యోగ నియామకాలు చేపడతారని. తమ ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ ఉత్తరులైన 2022 , 2023, 2024 విద్యార్థులు ప్రస్తుతం చివరి సంవత్సరం 2024-25 ఇంజనీరింగ్, ఎంబీఏ చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు హాజరయ్యేవారు 6 సెట్ల ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలన్నారు. తమ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. దీనిని అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ కళాశాల స్థాపించిన నాటి నుండి ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు ఉపయోగంగా మారిందన్నారు. తమ కళాశాల అటానమస్ హోదా పొంది రానున్న కాలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను విలువలతో కూడిన విద్యను అందించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం .గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి ,హెచ్ ఓడిలు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ నటరాజన్, పద్మిని, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ రామ్మోహన్ , చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : చిరుమల్ల రాకేశ్ కుమార్

హైదరాబాద్ : పెద్దపల్లి జిల్లా ధర్మారంలో బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీఆర్ఎస్ నేత చిరుమల్ల రాకేశ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని మా బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే, విప్ లక్ష్మణ్ కుమార్.. ఉత్తర కుమారుడు అయ్యాడు. చర్చ పెట్టాలి అన్నారు.. చర్చకు వస్తే ఈ విధంగా దాడి చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో సల్వాజి మాధవరావు మీద కూడా అక్రమ కేసులు పెట్టించి పోలీసులతో కొట్టించిన చరిత్ర లక్ష్మణ్ కుమార్‌కు ఉంది. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కేసీఆర్ దళిత బంధు ఇచ్చారు.. ఇంట్లో ఆడబిడ్డకు అండగా ఉండేందుకు కల్యాణ లక్ష్మీ ఇచ్చారు అని రాకేశ్ గుర్తు చేశారు.మీరు అధికారంలోకి వచ్చాకా ఏ సంక్షేమ పథకం అమలు చేశారో చెప్పండి..? ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే దాడులు చేస్తున్నారు. ఇవాళ పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మా నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు దాడులు చేస్తే మేము కూడా ప్రతి దాడులు చేస్తాం తస్మాత్ జాగ్రత్త. మొన్న మా సభ సక్సస్ కావడంతో ఈఎన్సీ హరీరాంపై ఏసీబీ దాడులు చేసింది. ఇవాళ మళ్ళీ ఘోష్ కమిషన్ నోటీసులు అంటున్నారు. ప్రశ్నిస్తే పాపం అన్నట్టు వ్యవహరిస్తోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. మీడియా ద్వారానే నోటీస్ అని విన్నాం. నోటీసులు వస్తే మా అగ్ర నాయకులు మాట్లాడుతారు. పొలిటికల్ నాయకులకు నోటీసులు లేవన్నారు.. మళ్ళీ ఇప్పుడు నోటీసులు అంటున్నారు అని చిరుమల్ల రాకేశ్ పేర్కొన్నారు.



# బీటెక్ ఫీజును మించి ఎల్ కేజీ ఫీజు

హైదరాబాద్, మే 20, (న్యూస్ పల్స్)కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల లో స్కూల్ ఫీజులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఇంజినీరింగ్ ఫీజుల కంటే కూడా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ఫీజులు భారీగా ఉంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రైవేట్ కాలేజీల్లో ఇంజినీ రింగ్ ఏడాది ఫీజులు రూ.40వేలు నుంచి రూ.లక్ష వరకు ఉన్నాయి. అదే స్కూల్ ఫీజుల విషయానికొస్తే ఏడాదికి లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ విద్యానగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీ ఫీజుకు డొనేషన్ రూ.లక్ష, ఫీజు రూ.1.6లక్షలు ఉంది.మాదాపూర్, కొండా పూర్‌లోని సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చెప్పే స్కూళ్లలోనైతే ఎల్‌కేజీ ఫీజు రూ.4లక్షల వరకుంటే, ఒకటో తరగతి ఫీజు దాదాపు రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీకి రూ.60వేల వరకు డొనేషన్, రూ.1.5లక్షలు ఫీజును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఇందులో రకరకాల పేర్లతో ఈ ఫీజులను వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజులని, స్పెషల్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, డొనేషన్, కంప్యూటర్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ల్యాబ్ ఫీజులని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.కొన్ని స్కూళ్లు మాత్రం వీటికి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం.. అడ్మిషన్ తీసుకునేట ప్పుడు డొనేషన్ల లాంటి పేర్లతో ఎలాంటి ఫీజులను వసూలు చేయవద్దు. కానీ, కార్పొరేట్ పాఠశాలలు వీటిని పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఫీజులను ప్రతి ఏటా 20శాతం నుం చి 50శాతం వరకు పెంచేస్తున్నాయి. బడ్జెట్ స్కూళ్లు (చిన్నవి), ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు వేలు, లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఐఐటీ ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్‌లాం టి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను స్కూ ళ్లు ఆకర్షిస్తున్నాయి. వాస్తవానికి నిబంధనల ప్రకారం స్కూళ్లకు ఈ తరహా పేర్లు ఉండకూడదు. కానీ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో ఇవి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 12వేల వరకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళు న్నాయి. ఇందులో 40లక్షల వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఫీజులపై నియంత్రణ ఉండా లని గత కొన్నేళ్లుగా విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ సంఘాలు పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.అయితే ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం 2017లో కేసీఆర్ ప్రభుత్వం ప్రొ ఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమి టీ వేసింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇప్పటికీ ఫీజుల నియంత్రణపై సర్కారు నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఫీజు ల నియంత్రణపై దృష్టిసారించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించింది. పలు సంఘాల ప్రతినిధులు తమ వాదనలు వినిపించారు. ఏటా 15శాతం ఫీజులు పెం చుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.ఫీజుల పెంపు 15శాతం మించితేనే ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రొఫెసర్ తిరు పతిరావు కమిటీ సిఫారసులు అమలుచేయాలని కోరారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై దృష్టిపెట్టాలని, చిన్న చిన్న స్కూళ్లను ఇబ్బందులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మరోసారి దీనిపై ప్రభుత్వం సమావేశమై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు చెబుతున్నాయి

# జేకేఓసీ కార్మికుల బదిలీలు ఆపాలి : టీబీజీకేఎస్ నాయకులు



ఇల్లెందు, మే 20 : జేకేఓసీ కార్మికుల ట్రాన్స్ఫర్ ఆపాలి అని టీబీజీకేఎస్ నాయకులు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, ఇల్లెందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎం.డీ జాఫర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఇల్లెందు పట్టణం జగదాంబ సెంటర్ దిండిగల కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఒకవైపు ఇల్లెందును కాపాడుతాం, కార్మికుల ట్రాన్స్ఫర్లు ఆపుతామని చెప్పి గెలిచిన సంఘాలు ఈ రోజు కార్మికులు ట్రాన్స్ఫర్ అవుతుంటే చోద్యం చూస్తున్నట్లు తెలిపారు. పూసపల్లి ఓసీ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత కొత్త ఓసీలో తమకు భవిష్యత్ ఉంటుందని, ఇక ట్రాన్స్ఫర్లు లేకుండా ఉంటామని కార్మికులు భావించారు. గెలిచిన సంఘాలు, నాయకులు కూడా ఒక్క కార్మికుడిని ఇక్కడినుండి ట్రాన్స్ఫర్ కానివ్వమని చెప్పడంతో భరోసాగా ఉన్నారు.కానీ యాజమాన్యం మాత్రం డిప్యూటేషన్ అంటూ వంద కిలోమీటర్ల దూరం పంపడం, అందునా పాఠశాలలు ప్రారంభం కానున్న తరుణంలో ఇలా చేయడం ఎంతవరకు న్యాయమని కార్మికులు వాపోతున్నారు. కొంతమంది సీనియర్ కార్మికులు తమకు ట్రాన్స్ఫర్ ఇవ్వండి అని అడుగుతున్నా వారిని పక్కన పెట్టి డిప్యూటేషన్ ఇవ్వడమేమిటి అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే సీనియారిటీని కాదని ప్రొటెక్టెడ్ వర్క్ మెన్ అని కొంతమంది జూనియర్ కార్మికులను అప్పటికప్పుడు ఓఓ స్ట్రక్చర్ కమిటీలో పేర్లు పెట్టించి వారిని ఆపే ప్రయత్నం కార్మిక ద్రోహమేనని, ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే అని కార్మికులు పేర్కొంటున్నారు.ఒకవైపు సింగరేణి చైర్మన్ పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని చెబుతుంటే కొందరి ట్రాన్స్ఫర్లు ఆపడానికి అడ్డదారుల్లో కార్మికసంఘాలు ప్రయత్నం చేయటం హేయమైన చర్య అని, దీనిని ౹ఃఉఖా తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ప్రొటెక్టెడ్ వర్క్‌మెన్‌కు కూడా కొన్ని గైడ్ లైన్స్ ఉన్నాయని, వాటిని పాటించాలని లేదంటే కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. ట్రాన్స్ఫర్లలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన బాధ్యత ఏరియా అధికారులపై ఉందని. అవినీతికి ఆస్కారం లేకుండా ఏరియా గౌరవాన్ని కాపాడాలని టీబీజీకేఎస్ కోరుతుందని నాయకులు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డివి మాయమాటలు : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు




హైదరాబాద్ : కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత గిరిజన, ఆదివాసీల బతుకులు ఆగమయ్యాయని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సీఎం రేవంత్మాత్రం గప్పాలు కొడుతూ పబ్బం గడపుతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విలేకరులతో మాట్లాడారు.గిరిజనులను ఆదుకుంటాం.. ఆదివాసీలను ఉద్దరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలు వింటుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆయన చేసింది రవ్వంత.. చెప్పుకొనేది కొండంత అని చురకలంటించారు. నాడు శాంతియుతంగా ఎక్కడా గొడవలు కాకుండా రెండు, మూడు ఎకరాల చొప్పున పోడు పట్టాలు పంపిణీ చేశామని గుర్తుచేశారు. గిరి గూడెలకు భగీరథ కింద మంచినీళ్లు అందించిన మహానుభావుడని కొనియాడారు. కానీ రేవంత్ మాత్రం ఎకరం ఇచ్చి ఫోజులు కొడుతున్నారని విమర్శించారు. నల్లమల ఖనిజ సంపదపై కన్నేశారమో తెలియదు గానీ మాటిమాటికి నల్లమల పేరు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాయమాటలు ఏ ఒక్కరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సర్కారుకు బుద్ధిచెప్పేందుకు ఎదురుచూస్తున్నారని హెచ్చరించారు.

# రాజ్‌నాథ్‌ను కలిసిన మదర్సా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్




రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఉత్తరాఖండ్ మదర్సా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ముఫ్తీ షామూన్ ఖాస్మి మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, మేధావులు, సూఫీల ప్రతినిధి బృందం కలిసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు రక్షణ మంత్రిని అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నాయకత్వంలో భారత దళాలు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలను భారీ దెబ్బకొట్టాయన్నారు. ఈ సాహసోపేతమైన చర్యతో భారతదేశ వ్యూహం, భద్రతా విధానాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసిస్తున్నారన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో అమరవీరులైన సైనికుల కుటుంబాలకు, జమ్మూ కాశ్మీర్‌లో పాకిస్తాన్ దాడిలో మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ఆయన రక్షణ మంత్రిని కోరారు. ఉత్తరాఖండ్ మదర్సా బోర్డు పాఠ్యాంశాల్లో ఆపరేషన్ సిందూర్‌ను చేర్చాలని ఆలోచిస్తున్నట్లు ముఫ్తీ ఖాస్మీ తెలిపారు. దీని వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటంటే.. మదర్సాల్లో చదువుతున్న విద్యార్థులు దేశ సైనిక విజయాలు, జాతీయ భద్రత గురించి కూడా తెలుసుకోవచ్చునన్నారు.

# నేడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం

## -భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ- ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ - నెహ్రూ కుటుంబము నుండి మూడవ వారు) రాజీవ్ గాంధీ. 1984 , అక్టోబరు 31 న తల్లి ఇందిరా మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు.శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు.జీవిత చరిత్ర 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ - ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైల్‌ట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక



మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేదని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్‌గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్యకతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్య మిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరం లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. 'చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేక`పోయింది. దాంతో 1991వ సంవ త్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా, ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు.

# ఆవు పాలు, గేదె పాలు ఏవి మంచిదో తెలుసా...?



ఆవు పాలు మరియు గేదె పాలు రెండూ తమదైన ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. ఏది మంచిది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంచెం కష్టమే. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య పరిస్థితి మరియు ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది.ఆవు పాల లాభాలు:ఎముకలు మరియు దంతాల ఆరోగ్యానికి కాల్షియం చాలా ముఖ్యం. ఆవు పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం.శరీరం కణాల నిర్మాణానికి మరియు మరమ్మతుకు ప్రోటీన్ అవసరం. పాలు ప్రోటీన్ యొక్క మంచి మూలం.విటమిన్ డి, బి12, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఆవు పాలలో లభిస్తాయి.కొన్ని అధ్యయనాల ప్రకారం, పాలు తాగడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది.పాలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది." జున్ను పాలు తాగుతున్నారా..?"ఆవు పాల నష్టాలు:కొంతమందికి ల్యాక్టోస్ అనే చక్కెరను జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఇలాంటి వారికి పాలు తాగడం వల్ల అజీర్తి, వాయువు, అతిసారం వంటి సమస్యలు వస్తాయి.పూర్తి కొవ్వు పాలలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది హృదయ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.కొన్ని పాలలో గర్భధారణ హార్మోన్లు ఉంటాయి. ఇవి కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు.కొంతమందికి పాల ప్రోటీన్లకు అలర్జీ ఉంటుంది.గేదె పాల లాభాలు మరియు నష్టాలుగేదె పాలు పోషకాలతో నిండి ఉన్నాయి మరియు వేలాది సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. అయితే, ఇతర పాల వలె, గేదె పాలకు కూడా కొన్ని లాభాలు మరియు నష్టాలు ఉన్నాయి.గేదె పాల లాభాలు:గేదె పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యం, కండరాల అభివృద్ధి మరియు మొత్తం శరీర పనితీరుకు అవసరం. గేదె పాలలో ఉండే యాంటీబాడీలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.గేదె పాలలోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మరియు కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.గేదె పాలలోని ప్రోటీన్ శరీరాన్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది.


# ఖాళీ కడుపుతో జీలకర్ర నీళ్లు తాగితే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..

వి జీలకర్ర నీళ్లు అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే సహజ వైద్య పద్ధతి. జీలకర్రలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇది శరీరానికి మేలు చేస్తుంది. జీలకర్రని నీటిలో నానబెట్టడం ద్వారా వాటి పోషకాలు నీటిలో కలుస్తాయి, దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మంచి ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణశక్తి మెరుగుదల: జీలకర్ర నీళ్లు జీర్ణ వ్యవస్థకు సహాయపడుతుంది. ఇందులో ఉండే థైమోల్ అనే పదార్థం జీర్ణరసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, దీని వల్ల గ్యాస్ సమస్య, మలబద్ధకం మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" బరువు తగ్గడం: జీలకర్ర నీళ్లు బరువు తగ్గడంలో సహాయపడే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మెటాబాలిజం వేగంగా పనిచేస్తుంది, ఇది కొవ్వు కరుగుదలలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ల సమృద్ధి: "పరగడుపున నిమ్మరసం తేనె తాగుతున్నారా? ఒక్కక్షణం ఆగండి!" జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ల నివారణ: జీలకర్రలో యాంటీ మైక్రోబియల్ , యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని రోజూ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ముఖ్యంగా గుండెకు, లివర్‌కు రక్షణ కల్పిస్తుంది. "చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!" ఇమ్యూనిటీ పెంపు: జీలకర్రలో ఐరన్, విటమిన్ సి ఉంటాయి, ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఇది శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మొదలైన ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ప్రాధాన్యతా రంగాలకు భారీ కేటాయింపులు । చర్మానికి , జుట్టుకు మేలు: జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జీలకర్ర నీళ్లు తాగడం వల్ల చర్మం మెరుస్తూ ఆరోగ్యంగా మారుతుంది, జుట్టు ముడతలు రాకుండా ఆరోగ్యంగా పెరుగుతుంది. మధుమేహ నియంత్రణ: జీలకర్ర నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహంతో బాధపడుతున్న వారికి సహాయపడవచ్చు. జీలకర్ర నీళ్లను ఎలా తాగాలి: జీలకర్ర నీళ్లను తయారు చేయడం చాలా సులభం. 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. ఈ విధంగా తాగడం వల్ల మీరు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. రోజూ తాగడమే కాకుండా వైద్యుల సూచనలను కూడా అనుసరించాలి.



# కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?

కొబ్బరి నీరు ప్రకృతిద్వారా అందించిన ఒక శుద్ధమైన, ఆరోగ్యకరమైన పానీయం. ఇది సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన పానీయం కావడంతో ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి నీరులో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం కూడా ఆరోగ్యపరంగా కొన్ని ప్రయోజనాలు కలిగి ఉంటుంది, కానీ కొన్నిసార్లు దానికి ప్రతికూల ఫలితాలు కూడా కలగవచ్చు. ప్రయోజనాలు: హైడ్రేషన్: కొబ్బరి నీరులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని తక్షణమే హైడ్రేట్ చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం మరింత సమర్థవంతంగా నీటిని గ్రహిస్తుంది. ఇది వ్యాయామం తరువాత లేదా గరిష్ట వేడిలో బయట ఉన్నప్పుడు శరీరంలో తేమను తిరిగి పొందడంలో సహాయపడుతుంది. "ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!" ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్: కొబ్బరి నీరులో ఉన్న పొటాషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా సోడియం స్థాయిని మరింత పెంచుకోవడం సాధ్యమవుతుంది, ఇది నీటిని తక్కువగా విడిచిపెట్టేలా చేయడంలో సహకరిస్తుంది. ఎసిడిటీ తగ్గించడం: "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." కొబ్బరి నీరు త్రాగడం వల్ల ఆమ్లాన్ని తగ్గిస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించడంలో సహకరిస్తుంది. జీర్ణ ప్రక్రియకు సహాయం: కొబ్బరి నీరు సహజంగా తేలికగా ఉండి జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా జీర్ణక్రియను పెంపొందించుకోవచ్చు, ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.




# ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌ల్లో ఫుడ్ తింటున్నారా? ఎంత డేంజరో తెలుసా?


ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఆహారం ఉంచి తినడం ఆరోగ్యంపై కొన్ని ప్రభావాలను చూపుతుందనే ఆందోళనలు ఉన్నాయి. ఆధునిక జీవనశైలిలో ఈ బాక్స్‌లు సులభంగా అందుబాటులో ఉండడంతో, పిల్లల నుండి పెద్దల వరకు ప్రతిరోజూ వీటిని వాడుతున్నారు. అయితే, ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లలో ఉన్న రసాయనాలు, వేడి చేయడం వంటివి ఆరోగ్యానికి కీడు కలిగించే అవకాశముంది. ముఖ్యంగా ప్లాస్టిక్ రసాయనాలు శరీరంలో చేరి, కొన్ని సందర్భాలలో క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం కావచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్లాస్టిక్‌లో ఉండే హానికర రసాయనాలు: బిస్ఫెనాల్-ఏ (ః‌ఖం): కొన్ని ప్లాస్టిక్‌లు బిస్ఫెనాల్-ఏ (ః‌ఖం) అనే రసాయనాన్ని కలిగి ఉంటాయి, ఇది శరీరంలోకి ప్రవేశించి హార్మోన్లను అసమతుల్యంగా మార్చే ప్రమాదం ఉంది. ః‌ఖం వంటి రసాయనాలు ఎండోక్రైన్ వ్యవస్థకు హానికరంగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది కేన్సర్‌కు కూడా కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. "చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!" ఫ్తాలేట్స్: ఫ్తాలేట్స్ అనే రసాయనాలు కూడా హార్మోన్లలో మార్పులు కలిగించవచ్చు. గుండె, పేగు, కేన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వేడి చేయడం వల్ల కలిగే సమస్యలు: ప్లాస్టిక్ టిఫిన్ బాక్స్‌లను వంట గదిలో వాడడం, లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయడం వల్ల ప్లాస్టిక్‌లోని హానికర రసాయనాలు ఆహారంలోకి విడుదల కావచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి వెళ్లి తక్షణం సమస్యలు ఇవ్వకపోయినా, దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశం ఉంది. సున్నితమైన ప్లాస్టిక్: "ప్రమాదంలో మనిషి జీవితం: రోజుకు మనం ఎంత ప్లాస్టిక్ మింగుతున్నామో తెలుసా..? " ప్రథమంగా, ప్రతి ప్లాస్టిక్ ఒకేలా తయారు కాలేదు. నాణ్యమైన, ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌లలో ః‌ఖం-ఫ్రీ టాగ్ ఉంటే, వీటిని ఉపయోగించడం మరింత సురక్షితం. కానీ, తక్కువ నాణ్యత గల ప్లాస్టిక్‌లు ఎక్కువగా వేడి చేయడం వల్ల కేన్సర్ ముప్పును పెంచుతాయని భావిస్తారు.



# అమ్మో.. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం తింటున్నారా?



ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం, భారతీయ వంటగదుల్లో చాలా సాధారణం. ఇది తక్కువ సమయంలో ఆహారాన్ని రుచికరంగా, సమర్థవంతంగా తయారు చేయడంలో సహాయపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యానికి ఎంతవరకు మంచిదో అనే ప్రశ్నకు సంబంధించి కొన్ని ఆరోగ్యపరమైన పాయింట్లు మరియు చర్చలు ఉన్నాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో ప్రయోజనాలు: పోషకాల ప్రిజర్వేషన్: ప్రెషర్ కుక్కర్‌తో ఆహారాన్ని త్వరగా వండుతారు కాబట్టి ఇందులోని పోషకాలు బాగా కాపాడబడతాయి. సాధారణ వంటల్లో ఎక్కువ కాలం పైనుంచి తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల అనేక పోషకాలు నశించే అవకాశం ఉంది. కానీ ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు తక్కువ సమయంలో ఆహారం ఉడికిపోవడంతో పోషకాలు మరింత ప్రిజర్వ్ అవుతాయి. "జినీఎజీబినీ ఔవలిబ: మీడియాకు గట్టిగా ఇచ్చిపడేసిన జొమాటో అఖా.. ఫ్యూచర్ డేటెట్ ఫుడ్‌పై క్లారిటీ" ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు: వేడి, గాలి తగలకుండా వేగంగా ఉడికించడం వల్ల విటమిన్ సి, బి విటమిన్లు, మరియు ఫైబర్ పోకుండానే ఉంటాయి. సలాడ్లు, కూరగాయలు, మరియు కాయధాన్యాలు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు వాటిలోని ఖనిజాలు ఎక్కువగా కాపాడబడతాయి. సమయం మరియు ఇంధన ఆదా: "ఊఎటవతీజీఎజీట: వామ్మో బొద్దింకలు.. రెస్టారెంట్లలో దారుణ పరిస్థితులు..!" ప్రెషర్ కుక్కర్ తక్కువ సమయంలోనే ఎక్కువ ఆహారాన్ని వండే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది గ్యాస్ లేదా విద్యుత్ పొదుపుకు కారణం అవుతుంది. ఈ విధానం వేగంగా కాయధాన్యాలు, మాంసాలు, కూరలు, వంటకాలు వండుకోవడానికి చాలా సులభమైనది. చెడు బాక్టీరియా నివారణ: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతలో వంట చేయడం వల్ల ఆహారంలో ఉండే హానికరమైన బాక్టీరియాను తక్షణం నాశనం చేస్తుంది. ఇలా చేయడం ద్వారా ఆహారం సురక్షితంగా ఉంటుందని భావించవచ్చు. "ఉదయాన్నే నానబెట్టిన గింజలు ఎందుకు తినాలి? శరీరంలో కలిగే మార్పులు ఏమిటి?" ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో నష్టాలు: పోషక లోపం: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించే కారణంగా కొన్నిసార్లు కొంతమేరకు పోషకాలు నశించే అవకాశం ఉంది. ముఖ్యంగా విటమిన్ సి, బి విటమిన్లు వంటివి అధిక వేడికి సున్నితంగా ఉండటంతో అవి కొంత పోవచ్చు. కార్బనేట్ ఉత్పత్తి: కొన్ని పరిశోధనల ప్రకారం, ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడిలో వండిన ఆహారంలో కార్బనేట్ అనేది ఏర్పడవచ్చు. ఈ కార్బనేట్స్ ఎక్కువగా ఉండడం ఆరోగ్యానికి హానికరం కావచ్చని అంటున్నారు, కానీ దీనిపై ఇంకా పూర్తి స్థాయి పరిశోధన అవసరం. సహజ రుచులు నశించడం: ంటలవతీబితిబవఎవనిబి కొన్ని కూరగాయలు, కాయధాన్యాలు ఉడికినపుడు వాటి సహజ రుచులు ప్రెషర్ కుక్కర్‌లో నశించవచ్చు. ఈ రసాలు పోవడం వల్ల ఆహారం యొక్క సహజ రుచులు కొంచెం తగ్గిపోవచ్చు. అధిక వేడి, ఒత్తిడితో ఆహారం పాచిపోవడం: అధిక వేడి మరియు ఒత్తిడి కారణంగా ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం కొన్నిసార్లు పాచిపోవడం లేదా కఠినంగా మారిపోవచ్చు. ఉదాహరణకు, కూరగాయలు లేదా కాయధాన్యాలు ఎక్కువగా వండితే దాని ఫైబర్ కఠినతరం కావచ్చు, ఇది జీర్ణం కావడం కష్టమవుతుంది. అధిక ఒత్తిడి వల్ల పోషకాల నష్టం: కొన్ని సున్నితమైన పోషకాలు అధిక ఒత్తిడిలో ప్రిజర్వ్ చేయడం కష్టమైన పని, ఎందుకంటే అవి సులభంగా విరుగుడతాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం మితంగా వాడితే ఆరోగ్యానికి మంచిదేనని చెప్పొచ్చు. అయితే, సున్నితమైన పోషకాలు, ప్రత్యేకంగా కొందరు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం, మరికొన్ని వంటకాలను సన్నని వేడి మీద వండడం ఉత్తమం.




# ఘట్టమనేని నుంచి మరో వారసుడు.. రంగంలోకి టాప్ ప్రొడక్షన్స్!

టాలీవుడ్‌లో ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. సూపర్‌స్టార్ మహేష్ బాబు సోదరుడు, నిర్మాత రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నాడు. ఈ యువ హీరోని దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేయనున్నాడు. ఆర్ఎక్స్ 100, మహా సముద్రం, మంగళవారం సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి, ఈ సినిమాతో జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ మరో హిట్ కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. క్లారిటీ ఘట్టమనేని కుటుంబం టాలీవుడ్‌లో ఎప్పుడూ ప్రత్యేక స్థానం సంపాదించింది. సూపర్‌స్టార్ కృష్ణ నుంచి మహేష్ బాబు వరకు, ఈ కుటుంబం నటనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఇప్పుడు రమేష్ బాబు కుమారుడు



జయకృష్ణ ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా కోసం జయకృష్ణ ఇప్పటికే నటన శిక్షణ పూర్తి చేసుకున్నాడని, తన తొలి చిత్రంతోనే అభిమానులను ఆకట్టుకునేందుకు సన్నద్ధమవుతున్నాడని సమాచారం. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌస్‌లైన వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. వైజయంతీ మూవీస్ జగదేకవీరుడు అతిలోక సుందరి, మహర్షి, కల్కి లాంటి బ్లాక్‌బస్టర్‌లను అందించగా, ఆనంది ఆర్ట్స్ కూడా అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించింది. ఈ రెండు బడా ప్రొడక్షన్ హౌస్‌లు కలిసి ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నాయి.ఓజీ షూటింగ్ ఒకేసారా? త్వరలో ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా కోసం సూపర్‌స్టార్ మహేష్ బాబు కూడా బ్యాక్‌గ్రౌండ్‌లో సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు సమాచారం. మహేష్ బాబు తన అన్నయ్య కుమారుడైన జయకృష్ణ తొలి చిత్రం విజయవంతం కావాలని, మంచి ఆరంభం దక్కాలని కోరుకుంటున్నాడు. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది, కథను అజయ్ భూపతి ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా యాక్షన్, ఎమోషనల్ డ్రామాతో కూడిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని టాక్. జయకృష్ణ ఎంట్రీతో ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో టాలీవుడ్‌లో సత్తా చాటడానికి సిద్ధమవుతున్నాడు. అజయ్ భూపతి స్టైలిష్ డైరెక్షన్‌తో ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తి రేకెత్తిస్తోంది.

# నీకు అండగా ఉంటాను బాబాయ్, లవ్ యూ


బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ నటిస్తున్న 'భైరవం' సినిమా టాలీవుడ్‌లో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. విజయ్ కనకమేడల డైరెక్షన్‌లో, కెకె రాధామోహన్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మే 30న విడుదల కానుంది. తమిళ హిట్ 'గరుడన్' రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్ ఏలూరులో ఆదివారం గ్రాండ్‌గా జరిగింది. ఈ ఈవెంట్‌లో మంచు మనోజ్ భావోద్వేగ స్పీచ్ హైలైట్‌గా నిలిచింది, నారా రోహిత్ తన స్పందనతో అందరి దృష్టిని ఆకర్షించాడు.'భైరవం' సినిమాలో అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌లో ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామాతో అభిమానులను ఆకట్టుకుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 'నాంది', 'ఉగ్రం' సినిమాలతో సత్తా చాటిన విజయ్ కనకమేడల డైరెక్షన్‌లో మరో హిట్ అవుతుందని అంచనాలు నెలకొన్నాయి. ఈ ఈవెంట్‌లో మనోజ్ తన కుటుంబ సమస్యలను ప్రస్తావిస్తూ ఎమోషనల్ అయ్యాడు.మనోజ్ మాట్లాడుతూ, "సొంత వాళ్లు దూరం పెట్టిన ఈ రోజుల్లో మీరు నన్ను దగ్గర చేసుకుని ఇంత ప్రేమను చూపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎన్నో జరిగాయి, ఎన్నో చూశాను. కట్టుబట్టలతో రోడ్డుపైకి తెచ్చారు" అని భావోద్వేగంగా అన్నాడు. తాను ఎప్పటికీ మోహన్ బాబు కుమారుడినేనని, కట్టె కాలే వరకు ఆయన కొడుకుగానే ఉంటానని చెప్పాడు. ఈ స్పీచ్ ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచింది, అభిమానులను కంటతడి పెట్టించింది.ఈ ఈవెంట్ తర్వాత నారా రోహిత్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "ఏలూరులో 'భైరవం' ఈవెంట్ అద్భుతంగా జరిగింది. ఈవెంట్‌ను ప్రత్యేకం చేసిన ఏలూరు ప్రజలకు ధన్యవాదాలు.



ఈ ఈవెంట్‌లో మనోజ్ బాబాయ్ స్పీచ్ హైలైట్, ఎంతో పవర్‌ఫుల్‌గా, భావోద్వేగంగా, హృదయాన్ని హత్తుకునేలా ఉంది. ఏది ఏమైనా నీకు అండగా ఉంటాను బాబాయ్, లవ్ యూ" అని రోహిత్ రాశాడు.రోహిత్ ఈవెంట్‌లో 'భైరవం' గురించి మాట్లాడుతూ, "ఈ సినిమా నా కెరీర్‌లో స్పెషల్. బెల్లంకొండ సురేశ్ ఈ కథను తీసుకొచ్చారు, విజయ్ కనకమేడల డైరెక్షన్‌తో నమ్మకం కలిగింది. సాయి, మనోజ్ నటిస్తున్నారని తెలిసి సంతోషించాను. మనోజ్‌తో చిన్నప్పటి నుంచి సన్నిహిత అనుబంధం ఉంది, ఈ సినిమాతో మా బంధం మరింత బలపడింది" అని అన్నాడు. మొత్తంగా, 'భైరవం' ట్రైలర్ ఈవెంట్ అభిమానులకు ఎమోషనల్ ఎక్స్‌పీరియన్స్‌గా నిలిచింది. మనోజ్, రోహిత్ మధ్య అనుబంధం, ఈ సినిమా హైప్‌ను మరింత పెంచింది. మే 30న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.


# నాని ది ప్యారడైజ్ లో 'కిల్' సైకో!

నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ఇటీవల విడుదలైన 'హిట్ 3' సినిమా రూ. 100 కోట్ల గ్రాస్‌ను దాటి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సక్సెస్‌తో నాని ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్'పై ఫోకస్ చేశాడు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో, ఎస్ఎల్‌వి సినిమాస్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ వరల్డ్ మూవీ షూటింగ్ మొదలవకముందే భారీ బజ్ క్రియేట్ చేస్తోంది.1980ల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామా నాని కెరీర్‌లో మరో రికార్డ్ గా నిలవనుందని అభిమానులు ఆశిస్తున్నారు. 'ది ప్యారడైజ్' సినిమాకు సంబంధించి ఇప్పటికే పలు ఆసక్తికర అప్‌డేట్స్ వచ్చాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆడియో ఆల్బమ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం అనిరుధ్ ప్రత్యేకమైన బీట్స్‌తో మ్యాజిక్ క్రియేట్ చేయనున్నాడని టాక్ నడుస్తోంది.రైజింగ్ స్టార్ కాయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుందని సమాచారం వచ్చినప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరొక లీక్ వైరల్ అవుతోంది. లేటెస్ట్ బజ్ ప్రకారం, హిందీ సినిమా 'కిల్'లో తన సైకో నటనతో భయపెట్టిన రాఘవ్ జుయల్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించనున్నాడు. 'కింగ్ ఆఫ్ స్లో మోషన్'గా పేరుగాంచిన రాఘవ్ ఈ సినిమాకు ప్రత్యేక ఎనర్జీని తీసుకొస్తాడని టీమ్ భావిస్తోంది.ఈ విషయంపై త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని సమాచారం. రాఘవ్ ఎంట్రీతో 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. సినిమా టెక్నికల్ టీమ్‌లో కూడా మార్పులు జరిగాయి. సినిమాటోగ్రాఫర్ జీకే విష్ణు వ్యక్తిగత కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. ఆయన స్థానంలో కొత్త సినిమాటోగ్రాఫర్ ఎవరనేది టీమ్ త్వరలో ప్రకటించనుంది.ఈ సినిమా విజువల్స్, సెట్ డిజైన్‌పై శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు, ఇది నాని అభిమానులకు విజువల్ ట్రీట్‌గా నిలవనుంది. 'ది ప్యారడైజ్' సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది, ఈ సినిమా 2026 సమ్మర్ లో రిలీజ్ కానుంది. నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో 'దసరా' తర్వాత మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. మొత్తంగా, 'ది ప్యారడైజ్' సినిమాతో నాని మరోసారి యాక్షన్ డ్రామాతో అలరించడానికి రెడీ అవుతున్నాడు. రాఘవ్ జుయల్ ఎంట్రీ, అనిరుధ్ సంగీతం, కాయదు లోహర్ ఫ్రెష్ లుక్‌తో ఈ సినిమా హైప్ డబుల్ అయింది. మరి సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.





# డ్యాన్స్ తో కేక పుట్టించిన తమన్నా.. నెట్టింట



స్టార్ హీరోయిన్, మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ లో దూసుకుపోతున్నారనే చెప్పాలి. భాషతో సంబంధం లేకుండా బాలీవుడ్, టాలీవుడ్ సహా ఇతర సినీ ఇండస్ట్రీల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా ఓదెల-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమ్మడు... తన యాక్టింగ్ తో మెప్పించారు. ఇప్పుడు పలు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. అదే సమయంలో హీరోయిన్ గా నటిస్తూనే.. అడపాదడపా స్పెషల్ సాంగ్స్ లో తళుక్కున మెరుస్తున్నారు మిల్కీ బ్యూటీ. ఇప్పటికే ఆమె చేసిన స్పెషల్ సాంగ్స్.. ఓ రేంజ్ లో హిట్ అయ్యాయి. సోషల్ మీడియాలో ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉన్నాయి. సినిమా ఏదైనా స్పెషల్ సాంగ్ అంటే తమన్నానే చేయాలనేంతలా పాపులారిటీ సంపాదించుకుంది." హోస్ట్ పై క్లారిటీ ఏ సాంగ్ అయినా.. తన డ్యాన్స్ స్కిల్స్, ఎక్స్ప్రెషన్స్ తో ఆడియన్స్ ను కట్టిపడే టాలెంట్ ఆమె సొంతం. ఇప్పుడు ఆమె డ్యాన్స్ చేసిన ఓ సాంగ్ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తమన్నా.. పలు సాంగ్స్ తో మెప్పించారు. తన డ్యాన్స్ తో ఓ రేంజ్ లో సందడి చేశారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. గ్రీన్ కలర్ మోడ్రన్ డ్రెస్ లో హీట్ పుట్టించే లుక్స్ తో.. తన ఎక్స్ప్రెషన్స్ తో మైమరపించింది తమన్నా. ఎవర్ గ్రీన్ హిట్ సాంగ్ కజరారేకు అయితే అదరగొట్టేసిందని చెప్పాలి. మొత్తానికి తమన్నా వీడియోస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీంతో నెటిజన్లు ఫుల్ గా రెస్పాండ్ అవుతున్నారు. దుమ్ముదులిపేశారని కామెంట్స్ పెడుతున్నారు. డ్యాన్స్ స్కిల్స్ సూపర్ అని.. ఎక్స్ప్రెషన్స్ వేరే లెవెల్ అని అనేక మంది నెటిజన్లు కొనియాడుతున్నారు. లైక్ కొట్టి వీడియోస్ ను ఇంకా వైరల్ చేస్తున్నారు. లుక్ అదిరిపోయిందని చెబుతున్నారు. ఏ సాంగ్ అయినా.. తమన్నా ఫ్లాట్ చేయడం పక్కా అని అంటున్నారు. మోస్ట్ టాలెంటెడ్ హీరోయిన్ అని తమన్నాను ఆకాశానికెత్తేస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. బాలీవుడ్ రైడ్ సీక్వెల్ లో స్పెషల్ సాంగ్ తో సందడి చేయనున్నారు తమన్నా. రీసెంట్ గా ఆ సాంగ్ ప్రోమో రిలీజ్ అవ్వగా.. సూపర్ రెస్పాన్స్ వచ్చింది. రేంజర్ లో యాక్ట్ చేస్తున్న తమన్నా.. అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రాజెక్ట్ డయరింగ్ పార్టనర్స్ లో కనిపించనున్నారు. వీటితోపాటు మరికొన్ని ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్నారు.

# ఇంట్రెస్టింగ్ సీక్వెల్ ను మొదలెట్టిన తాప్సీ

విభిన్న కథలను ఎంచుకుంటూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్న తాప్సీ పన్ను నుంచి 2018లో వచ్చిన ముల్క్ సినిమా ఎంత మంచి టాక్ ను తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కోర్టు రూమ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమాలో తాప్సీ తో పాటూ రిషి కపూర్ కూడా నటించి ఆ సినిమాను మరింత రక్తి కట్టించి ఆడియన్స్ ను మరింత ఆకట్టుకున్నారు. ఓ ముస్లిం కుటుంబం ఎదుర్కొనే మతతత్వానికి సంబంధించిన కథగా ముల్క్ తెరకెక్కింది. ముస్లిం కుటుంబానికి చెందిన మురాద్ అలీ మొహమ్మద్ ఉగ్రవాదంలో చిక్కుకున్న తర్వాత కోల్పోయిన గౌరవాన్ని తిరిగి పొందడానికి చేసే ప్రయత్నంగా ముల్క్ రూపొందింది.



ఈ సినిమాలో తాప్సీ, రిషి కపూర్ తో పాటూ రజత్ కపూర్, మనోజ్ పహ్వా, ప్రతీక్ బబ్బర్, అశుతోష్ రానా, నీనా గుప్తా, ప్రాచీ షా పాండ్యా కూడా నటించారు. ఇప్పుడు ముల్క్ సినిమాకు సీక్వెల్ గా ముల్క్2 రాబోతుంది. ముల్క్ సినిమాకు దర్శకత్వం వహించిన అనుభవ్ సిన్హానే ఈ సీక్వెల్ కు కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. ముల్క్ సినిమాలానే ఈ సినిమా కూడా ఐడెంటిటీ, విశ్వాసం, పౌర హక్కులకు సంబంధించిన అంశాలను మరోసారి లోతుగా పరిశీలిస్తుందని చిత్ర యూనిట్ హామీ ఇస్తోంది.

# ...జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నా...


**వేదవతి ప్రాజెక్టు తో పాటు, కర్నూలు టూ బళ్లారి జాతీయ రహదారిని నిర్మిస్తాం...**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కలిసి కట్టుగా కృష చేయాలి.. ఎం.పి బస్తిపాటి నాగరాజు**



కర్నూలు , :- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఆలూరు లో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఎం.పి పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.. వేదవతి ప్రాజెక్టు తో పాటు కర్నూలు టూ బళ్లారి జాతీయ రహదారి ని నిర్మించి తీరుతామన్నారు.. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక నాయకుడు చంద్రబాబే అన్నారు..ఇక కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు...

## నీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ కట్ :నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు నగరపాలక సంస్థ;నగరంలోని ఎవరైనా తాగునీటిని వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్‌ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో పూడికతీత పనులను చేపట్టాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజారోగ్య అధికారిను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంతమంది విలువైన త్రాగు నీటిని రహదారులు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందుబాటులో ఉండుటకు సహకరించా లని కోరారు. ఎవరైనా వృథా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి, కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌లను కమిషనర్ పరిశీలించి, అల్పాహారం చేస్తున్న వారితో ఆహార నాణ్యతపై ఆరా తీశారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులపై మోదీ ప్రభుత్వ దాడిని ఖండిస్తూ నాలుగు శ్రమ కోడ్‌లకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల ధర్నా కార్యక్రమం

కర్నూలు(విజయ సారథి):మోదీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు శ్రమ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఐఎన్టీ యూసీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుంకన్న,ఇతర ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"మోదీ సర్కారు తీసుకొచ్చిన నాలుగు శ్రమ కోడ్‌లు భారత కార్మిక వర్గానికి పెనుముప్పుగా మారబోతున్నా యి. ఈ కోడ్‌లు ఉద్యోగ భద్ర తను హరించి, సామాజిక భద్రత హక్కులను నిర్వీర్యం చేస్తాయి. యజమానులకు అపరిమిత అధికారం కల్పించి, కార్మికుల హక్కులకు భంగం కలిగించనున్నాయి. ఇది కార్మికుల హక్కు లను దెబ్బతీయడంలో ఒక ఘోర మైన మైలురాయి. అందుకే దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఈ న్యాయవిరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా పోరాటం లో దిగాయి."ఈ నిరసన కార్యక్రమం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు మరియు సెంట్రల్ ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ డా. జి. సంజీవ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించబడింది. దేశవ్యాప్తంగా కార్మిక నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మునెప్ప ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎం సుంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కె గోవింద్ ఐఎన్టీయూసీ కర్నూల్ సిటీ అధ్యక్షులు ఐఎన్టి య సి కార్యకర్తలు శేఖర్, మోదిన్ భాష, షేక్షావలిఇతర పాల్గొన్న కార్మిక సంఘాలు:ఏఐటియుసి,సిఐటియుసి ఐఎఫ్టియు, ఇతర కేంద్ర కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ పోరాటానికి మద్దతుగా పాల్గొన్నారు




# జగన్ అరెస్ట్ తప్పదా...



కడప, మే 20,ఏపీ లిక్కర్ స్కాం కేసు వైసీపీలో ప్రకంపనలు రేపుతోందా? కేసులో గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారులు అరెస్టులు, రిమాండ్ బాట పడుతుండడం ఫ్యాన్ పార్టీలో గుబులు రేపుతోందా? ఇప్పటికే సిట్ పలువురు ముఖ్య నేతలను, ఉన్నతాధికారులను అరెస్ట్ చేసి విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసులో గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో పనిచేసిన కీలక అధికారులంతా ఒక్కొక్కరుగా అరెస్ట్ అవుతుండడంతో వైసీపీలో గుబులు రేపుతోందట.జగన్ సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారి కె.ధనుంజయ్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేయడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. అలాగే మాజీ సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పను కూడా సిట్ అరెస్ట్ చేసి విచారిస్తోంది. అయితే సిట్ విచారణలో ఈ ముగ్గురు కీలక నిందితులు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ప్రాథమిక విచారణలో తేలిన అంశాలన్నింటిని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు. దీంతో ముందు ముందు మరిన్ని కీలక అరెస్టులు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.లిక్కర్ స్కాంలో అన్నీతానై వ్యవహరించిన ఏ1 రాజ్ కసిరెడ్డిని పోలీసులు ఎప్పుడో అరెస్టు చేశారు. ఆయన వాంగ్మూలంతో గత ప్రభుత్వంలో సీఎంవోలో కీలక అధికారులుగా పనిచేసిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డిని తాజాగా అరెస్టు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వంతో సంబంధం లేని బాలాజీ గోవిందప్ప అనే ఆడిటర్, భారతీ సిమెంట్స్ పర్మినెంట్ డైరెక్టరును రిమాండుకు తరలించారు. ఈ ముగ్గురి అరెస్టుతో సిట్ నెక్స్ట్ స్టెప్ ఏంటి అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. ముందుగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాలని ప్రభుత్వం వ్యూహాత్మకంగా పథకం వేసిందని అంటున్నారు.లిక్కర్ స్కాంలో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న ఎంపీ మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితులు.. జగన్ తో మంచి అనుభందం ఉన్న మిథున్ రెడ్డిని ఇరుకునపెడితే జగన్ ను ఇబ్బంది పెట్టొచ్చని వ్యూహం ప్రభుత్వం అమలు చేస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి., లిక్కర్ స్కాంలో కమీషన్ల మొత్తం రాజ్ కేసిరెడ్డి ద్వారా ధనుంజయ్ రెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డికి చేరిందని వారిద్దరూ బిగ్ బాస్ కు అందజేశారని సిట్ లీకులిస్తోంది. అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రమేయం ఉందని పరోక్షంగా సిట్ ప్రచారం చేస్తోందని అంటున్నారు.ప్రస్తుతానికి జగన్ ను ఇబ్బంది పెట్టే సరైన ఆధారాలు లేకపోవడంతో కేసులో ఎక్కడా ఆయన పేరు ప్రస్తావించడం లేదని చెబుతున్నారు. కానీ, ఆయన చుట్టూ ఉన్నవారిని అరెస్టు చేయడం ద్వారా జగన్ ను టచ్ చేసే అవకాశాలు ఉన్నాయనే సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. స్కాంలో వచ్చిన ముడుపులు వేరే వారికి బదిలీ చేయడంలో ఏ1 రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించారని ఆర్డర్ ఆఫ్స్‌పై నిర్ణయాల్లో ఇతర నిందితులతో కలిసి ధనుంజయ్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.లిక్కర్ స్కాంలో ఏ1, తన సన్నిహితుల నుంచి ముడుపులు వసూలు చేసి చివరికు ఎవరికి చేర్చారో గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. సిండికేట్ సభ్యుల సమావేశాల్లో పాల్గొని ముడుపులు సకాలంలో అందేలా చూశారని సిట్ గుర్తించిందట. ఈ కేసులో ఏ1 రాజ్ కసిరెడ్డి, ఏ2 వాసుదేవ రెడ్డి, ఏ3 సత్య ప్రసాద్, ఏ4 మిథున్ రెడ్డి, ఏ5 విజయ సాయిరెడ్డి కలిసి అనేక సమావేశాల్లో పాల్గొన్నారని..ఏ1 కసిరెడ్డి కార్యాలయానికి పదే పదే వెళ్లి ముడుపుల వసూళ్లు పర్యవేక్షించారని సిట్ రిమాం(డిపోర్టులో పేర్కొంది.ఏపీ లిక్కర్ స్కాంలో ఒకవైపు కీలక నిందితులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని విచారించిన సిట్..ఆ తర్వాత వీరిని విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా..కోర్టు వీరికి 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ను విధించింది. వెంటనే వారిద్దరిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే వీరినుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని.. ఇద్దరిని ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని రిమాండ్ రిపోర్టో సిట్ కోరింది తద్వారా వీరి నుంచి మరిన్ని కీలక విషయాలను రాబట్టేందుకు సిట్ వ్యూహాలను రచిస్తోంది.ఇలా ఒకవైపు సిట్ ప్రశ్నలవర్షం, మరోవైపు కోర్టుల్లో వీరికి ముందస్తు బెయిళ్లు లభించకపోవడంతో జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఒకవైపు సిట్ దర్యాప్తు కొనసాగుతుంటే మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగింది. ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డిలను ఈడీ కూడా విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈడీ విచారణలో బయటపడే విషయాలను బట్టి వీరి ఆస్తులతో పాటు బంధువులు, సన్నిహితుల ఆస్తులను కూడీ ఈడీ అటాచ్ చేసే అవకాశం స్పష్టంగా కన్పిస్తోంది.. ఈడీ విచారణలో ఎలాంటి విషయాలను బయటపెడతారో చూడాల్సి ఉంది.ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటివరకు మొత్తం ఏడుగురిని సిట్ అరెస్ట్ చేసింది. ఈ ఏడుగురిలో ఆరుగురు నేరుగా ప్రధాన నిందితుడు ఏ1 అయిన కేసిరెడ్డితో సంబంధాలు ఉన్నవారుగా సిట్ ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. ఇక ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డిలు సిట్ కస్టడీ విచారణలో ఏం చెప్పబోతున్నారనేదే ఉత్కంఠగా మారింది. అయితే ఓవైపు సిట్ వేట, మరోవైపు రంగంలోకి దిగిన ఈడీ..మరోవైపు కోర్టుల్లో వీరికి చుక్కెదురు?ఇలా ఎటువెళ్లినా నిందితులందరికి నిరాశే ఎదురవుతోంది.ఈ పరిణామాలు చూస్తుంటే?లిక్కర్ స్కాంలో వైసీపీ నేతలు తప్పించుకునే దారులన్నీ మూసుకుపోయినట్లే అన్న టాక్ విన్పిస్తోంది. ఈ కేసులో వైసీపీ అధినేత జగన్ ఇక అష్టదిగ్బంధనంలో చిక్కుకున్నట్లే అన్న వాదనలు విన్పిస్తున్నాయి. కేసులో కీలకంగా ఉన్న ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప?ఈ ముగ్గురు చెప్పే విషయాలను బట్టి?రాబోయే రోజుల్లో పార్టీ పెద్దల అరెస్ట్ లు ఉండొచ్చనే ఊహాగానాలు పార్టీవర్గాల్లో విన్పిస్తున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేస్తారా? మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ ఆయనదేనా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అనుమానంలో నిజం ఉందా? అంతటి సాహసం చంద్రబాబు చేస్తారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. సెంటిమెంట్ అనే ప్రాతిపదికన ఏపీ రాజకీయాలు జరుగుతుంటాయి. కాంగ్రెస్ పార్టీ అకారణంగా జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేయడంతోనే ఆయనపై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటయింది. అధికారంలోకి రాగలిగింది. మొన్నటికి మొన్న చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం కూడా సింపతి వచ్చింది. మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమి గెలుపునకు కారణమైంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తారా? అనే ప్రశ్న వినిపిస్తోంది.ప్రస్తుతం మద్యం కుంభకోణం ఏపీలో కుదిపేస్తోంది. ఈ కేసులో వరుసుగా కీలక వ్యక్తుల అరెస్టులు జరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం అనుమానించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫుల్ ఫోకస్ పెట్టింది. సిఐడి ప్రాథమిక విచారణ చేపట్టింది. కీలక ఆధారాలు లభించడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేతలు, అధికారుల పేర్లు బయటపడ్డాయి. దీంతో అరెస్టుల పర్వం కూడా ప్రారంభం అయింది. ఇప్పటికే 8 మంది వరకు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి ది అని తెగ ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా రాజ్ కసిరెడ్డి ఉన్నారు. ఇదే విషయాన్ని ఇదే కేసులో ఏ 5 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకటించారు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఆయనకు నోటీసులు ఇవ్వడంతో విచారణకు హాజరయ్యారు. ఆధారాలతో పాటు కీలక వాంగ్మూలం కూడా ఇచ్చారు. రాజ్ కసిరెడ్డి తో పాటు ఆయన ప్రధాన అనుచరుడు అరెస్ట్ అయ్యారు. అంతకుముందు వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఏపీ బేవరేజెస్ ఎండిగా పనిచేసిన వాసుదేవ రెడ్డి సైతం అరెస్టయ్యారు. ఇటీవల వైసిపి హయాంలో సీఎంఓలో కీలకంగా వ్యవహరించిన ధనుంజయ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. ఈ వరుస కీలక వ్యక్తులు అరెస్టు కావడంతో తదుపరి అరెస్ట్ జగన్మోహన్ రెడ్డి అని తెగ ప్రచారం జరుగుతోంది.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఇంకా నాలుగేళ్ల పాలన ఉంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా బదనం చేస్తేనే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అవుతుందని ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం ద్వారా మరోసారి ఆయన అవినీతిని బయట పెట్టవచ్చు అని కూటమి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కు ముహూర్తం ఖరారు చేశారని కూడా ప్రచారం జరుగుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు కడపలో మహానాడు జరగనుంది. మహానాడుకు ముందే జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తారని.. తద్వారా టిడిపి క్యాడర్లో ఫుల్ జోష్ వస్తుందని అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డిని అంత త్వరగా అరెస్టు చేయరని.. ముందు చుట్టూ ఉన్న నేతల చుట్టూ ఉచ్చు బిగిస్తారని మరో అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి

## గ్రామీణ వైద్యుల అవసరం ఉంది కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్.



కైకలూరు(విజయ సారథి):పల్లెలకు క్వాలిఫైడ్ వైద్యులు రానంతవరకు గ్రామీణ వైద్యుల అవసరం ఎంతైనా ఉందని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. అనుభవ సంఘాల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్, బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఏపీ (బిహెచ్ఎంపిఏ (ఏపీ)) ఆధ్వర్యంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదా ప్రసాదరావు సారథ్యంలో గ్రామీణ వైద్య నాయకులు ఎమ్మెల్యేను కలిసి సమస్యల చిట్టా విప్పారు. సావధానంగా విన్న ఆయన పై విధంగా అన్నారు. రానున్న కాలంలో తనకున్న సమాచారం మేరకు తన శక్తివంచన లేకుండా సాయపడతానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి మాట్లాడుతానని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరి ఉమాశంకర్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగాచంద్రశేఖర్ (నాని) గుడివాడ ఏరియా అధ్యక్షులు పంగా ఎర్రం నాయుడు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కైకలూరు అధ్యక్షులు గెద్దాడ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు-విజయవాడ మధ్య జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం:రాష్ట్ర మంత్రి టి.జి భరత్



కర్నూలు(విజయ సారథి):కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కిర్లంపూడి ఎస్సై సతీష్ సేవలు అభినందనీయం:పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు.

కిర్లంపూడి(విజయ సారథి):కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ సేవలు అభినందనీయమని కాకినాడ జిల్లా పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు అన్నారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు,గత నాలుగు నెలలుగా స్టేషన్ కు వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా,జిల్లాలోనే అతి తక్కువ కేసుల నమోదు అయిన పోలీస్ స్టేషన్ గా గుర్తింపు రావడానికి కృషి చేసిన కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తో పాటు, స్టేషన్ రైటర్ ఎన్.వి రమణతో పాటు పలువురు స్టేషన్ సిబ్బందిని మంగళవారం పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు,జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరిరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల కాలంలో ఎస్సై జి.సతీష్ తో పాటు స్టేషన్ సిబ్బంది మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా స్టేషన్ కు వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించి అతి తక్కువ కేసులు నమోదు కావడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోరైటర్ ఎన్ వి. రమణ,అసిస్టెంట్ రైటర్ ఏవి.సుబ్బిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ కె.శ్రీనివాస్ దొర, కోర్ట్ కానిస్టేబుల్ రాజాబాబు,కృపా,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# రోజు రోజుకూ దళితులపై పెరుగుతున్న దాడులు

**తిరుపతి జిల్లా విద్యానికేతన్ కాలేజీలో బీటెక్ విద్యార్థిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**నిందితులకు రక్షణ కల్పిస్తున్న అధికార పార్టీ పెద్ద మనుషులు**
**అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన**




తిరుపతి(విజయ సారథి):దళితుడు బీటెక్ విద్యార్థి జేమ్స్ పై దాడి చేసి అవమానించినందుకు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లె ఎల్లయ్య డిమాండ్ చేశారు.దళితుడు జేమ్స్ నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామానికి చెందినవాడు. వారి తల్లితండ్రులు వ్యవసాయ పనులు చేస్తూ బీటెక్ 4 వ సంవత్సరం వరకు చదివించారు. తిరుపతి జిల్లాలో విద్యానికేతన్ కాలేజీలో చదువుతూ తన జూనియర్ అయిన అగ్రవర్ణ విద్యార్థులు పెట్టే అవమానాలను భరిస్తూ అవమానంగా మాట్లాడొద్దు అని ప్రశ్నించినందుకు కక్ష్య గట్టి కరకంబాడి ప్రాంతంలో కిడ్నాప్ చేసి తిరుచానూరు ప్రాంతంలో రెండు రోజులు బందీగా చేసి తన మూత్రాన్ని తనకే తాపించినారని ఆరోపిస్తూ సంబంధిత ప్రాంత పోలీసులకు దాడి చేసిన నిందితులైన గోపి, నాని, యశ్వంత్ నాయుడు తదితరులపై ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చెయ్యకుండా పోలీసులకు నచ్చే విధంగా మరో ఫిర్యాదును రాయించుకోవడం పోలీసులకు తగదన్నారు. రక్షించాల్సిన పోలీసులే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రక్షణ లేని వర్గాలైన దళిత, ఆదివాసీలకు రక్షణ కరువైతుందన్నారు. ఎస్సీ ఎస్టీ ఫిర్యాదులను నిర్లక్ష్యం చేసినా, తారుమారు చేసినా ఎస్సీ ఎస్టీఅట్రాసిటీ చట్టాల ప్రకారం పోలీసులు కూడా నిందితులు అవుతారని కొత్తపల్లె ఎల్లయ్య గారు ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల కార్యకర్తలు మాట్లాడినారు.హరిత మాట్లాడుతూ మొన్న ఉప ముఖ్యమంత్రి గెలిచిన నియోజకవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేశారు, ఈరోజ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో దళిత విద్యార్థిపై అమానుషంగా ప్రవర్తించారు. ముఖ్యమంత్రి సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, టీడీపీ నాయకుల అండదండలు ఉన్నాయని అసలైన నిందితులపై కేసులు పెట్టలేదన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకూ దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఇదిలా కొనసాగితే బాధితులను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఎస్ కన్వీనర్ లక్ష్మీ దేవి, ఏపీ దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బి. జయన్నా, బొడ్డు బాలకుమార్, మహాజన రాష్ట్ర సమితి అధ్యక్షుడు వై. చంద్రశేఖర్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర నాయకుడు యం. వెంకటన్న, బహుజన సమాఖ్య ప్రొద్దుటూరు నాయకులు అడ్వకేట్ దొరస్వామి నాయక్, రఘుపతి నాయక్, జయరాం నాయక్, చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం నరసింహులు మాదిగ, రాయలసీమ పరిరక్షణ సమితి నాయకుడు యం. ప్రతాప్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులను సత్వరమే పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల(విజయ సారథి):ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులును సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసుల వివరాలను ఎప్పటికపుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ. 6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ. 45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ. 1.73 కోట్ల రూపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రిమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాంసఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఏ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమిషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆభ్యున్నతికి నిరంతరం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ:శ్రీకాకుళం



(విజయ సారథి):బడుగు బలహీన వర్గాల ఆభ్యున్నతికి నిరంతరం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు శ్రీకాకుళం పట్టణంలోని 80 ఫీట్ రోడ్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గోండు శంకర్ ముఖ్య అతిధిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము ఒక సువర్ణ అక్షరాలతో గుర్తింపు పొందిందని , ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవం పెంచే విధంగా పార్టీ పని చేస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కారనలు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని, ఇది పేదల పార్టీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీలోకార్యకర్తలకు ఎప్పుడు సమచిత స్థానం ఉంటుందని, క్రియాశీలక సభ్యత్వాలు కోట్లలో ఉన్నాయని, కార్యకర్తకు అండగా ఐదు లక్షల బీమా సౌకర్యం పార్టీ కల్పిస్తుందని, అన్నారు. తెలుగుదేశం పార్టీలో మనందరం ఉండడం అది మన అదృష్టమేనని, పార్టీని నమ్ముకుని ఉన్నవారికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పనిచేయడం గొప్ప విషయమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని తెలిపారు . ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ పరిశీలకులు చింతల రామకృష్ణ గారు మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ లెక్కింపు పూర్తి -మఠం అధికారుల సమక్షంలో లెక్కింపు



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల వారి మఠం హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభించగా సాయంత్రం ఐదున్నర గంటలకు పూర్తి అయినట్టు మఠం మేనేజర వెంకటేష్ జోషి ఒక ప్రకటనలో తెలియజేశారు. హుండీ లెక్కింపు వివరాలు ఇలా ఉన్నాయి. నగదు 3,66,88,595 రాగా చిల్లర నాణేలు 12,21,860 రాగా మొత్తం కలిపి 3,79,10,455 ం ా ా య ం ల ం వచ్చిందన్నారు. బంగారు 74 గ్రాములు, వెండి1830 గ్రాములు వచ్చిందని తెలిపారు. లెక్కింపు పూర్తి అయిన తర్వాత నగదు చిల్లర నాణేలను బ్యాంకులలో జమ చేశామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వే ను పకడ్బందీగా చేపట్టాలి: సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

మంత్రాలయం(విజయ సారథి):రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ ఆదేశించారు. మంగళవారం మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామం లో జరుగుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సుంకేశ్వరి గ్రామంలో మొత్తం ఎంత భూ విస్తీర్ణం ఉంది, ప్రధాన సమస్యలు ఏవైనా ఉన్నాయా అని మండల రెవెన్యూ అధికారి రవి నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్లు, గ్రామ సచివాలయ సర్వేర్లు, వీఆర్వో, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com